ఈనాడు
అమరావతి
గుంటూరు
శనివారం అక్టోబరు 12, 2024

విశ్వవినోదిని.. విష్ణువిలాసిని

మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



ఇంద్రకీలాద్రి శోభాయమానమైంది. శరన్నవరాత్రి ఉత్సవాల తొమ్మిదో రోజు జగన్మాత.. మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చింది. మహిషాసురమర్దిని దర్శనంతో సకల శుభాలు చేకూరతాయనీ... ధైర్యం, స్థైర్యం, విజయం సిద్ధిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. శుక్రవారం వేకువ జామున 4 గంటల నుంచి రాత్రి 11 వరకూ భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గగుడిలో దసరా ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి.


జలవిహారం రద్దు..

విజయదశమి రోజు వైభవంగా నిర్వహించే తెప్పోత్సవంలో కీలక ఘట్టమైన జలవిహారాన్ని అధికారులు రద్దు చేశారు. కృష్ణా నదిలో వరద నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో హంస వాహనంపై నదీ విహారం సురక్షితం కాదని తేల్చారు. అందుకే.. శుక్రవారం ట్రయల్ రన్‌ను కూడా రద్దు చేశారు. ఎగువ నుంచి దాదాపు 40 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో జలవిహారాన్ని రద్దు చేశారు. కృష్ణా నదిలో దుర్గాఘాట్ వద్ద హంస వాహనాన్ని నిలకడగా ఉంచి.. పూజలు చేస్తారు. హంస వాహనంపై గంగ, పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తుల త్రిలోక సంచారానికి గుర్తుగా కృష్ణా నదిలో మూడుసార్లు చేసే జల విహారం రద్దు చేశారు. శనివారం సాయంత్రం కొండపై ఉన్న మల్లేశ్వరస్వామి ఆలయం నుంచి కనకదుర్గానగర్ మీదుగా ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కృష్ణా నది వద్దకు తీసుకొస్తారు.



నింగిలో బాణసంచా కాంతులు

వెలుగు జిలుగులో హంసవాహనం



దుర్గమ్మకు కుంకుమ పూజ



ఇంద్రకీలాద్రిపై అంతరాలయం వద్ద పుష్పాలంకరణ



నృత్య నీరాజనం

దసరా శరన్నవరాత్రుల్లో నేడు దుర్గమ్మ

రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనుంది. రాజరాజేశ్వరీ దేవి దివ్యదర్శనంతో జీవితం ధన్యమవుతుంది. సకల శుభాలు, విజయాలు సిద్ధిస్తాయి.

దర్శన వేళలు.. వేకువజామున 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు.

అన్నీ ఉచిత దర్శనాలే.. విజయదశమి రోజు వీఐపీ, వీవీఐపీ, టిక్కెట్ల దర్శనాలు లేవు. అన్ని లైన్లు ఉచిత దర్శనమే.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు



ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పిల్లలను పనిలో పెట్టుకుంటే నేరమని, అలా చేస్తే సంబంధిత యజమానులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్పీ తన కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హోటళ్లు, మెకానిక్, బేకరీ షాపులు, సూపర్‌బజార్‌లలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి పిల్లలను అప్పగించినట్లు చెప్పారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగ సీఐ నరసింహారావు, ఏఎస్సై బేబిరాణి పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 4,372 దరఖాస్తులు

- రాష్ట్రంలో తృతీయస్థానంలో గుంటూరు
- రూ. 87.44 కోట్ల ఆదాయం
- ఒక్కో దుకాణానికి 34 మంది పోటీ
- ప్రవాసాంధ్రులు, వృత్తి నిపుణుల ఆసక్తి



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – గుంటూరు నేరవార్తలు

మద్యం దుకాణాల లైసెన్సులకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. శుక్రవారం రాత్రి 7 గంటలతో స్వీకరణ గడువు ముగిసింది. గుంటూరు జిల్లాలోని 127 దుకాణాలకు 4,372 మంది దరఖాస్తు చేశారు. ఒక్కో దుకాణానికి సగటున 34 మంది పోటీ పడుతున్నారు. దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి రూ. 87.44 కోట్ల ఆదాయం సమకూరింది. దరఖాస్తులపరంగా రాష్ట్రంలో గుంటూరు జిల్లా మూడో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో ఎన్టీఆర్ (5,764), ఏలూరు (5,339) జిల్లాలున్నాయి. రాత్రి 7 గంటలలోగా ఆన్‌లైన్‌లో లాగిన్ అయినవారు అర్ధరాత్రి 12 గంటల్లోగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. దీంతో ఆశావహుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. చివరి రోజున గుంటూరు జిల్లావాసులతోపాటు తెలంగాణ వ్యాపారులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేశారు. ఎన్‌ఆర్‌ఐల తరపున వారి బంధువులు, స్నేహితులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేశారు. జోన్ డీసీ శ్రీనివాసులు, ఏసీ రవికుమార్‌రెడ్డి, ఈఎస్ అరుణకుమారి, ఏఈఎస్ మారయ్యబాబు పర్యవేక్షణలో గుంటూరు 1, 2 సీఐలు లత, యశోధరదేవితోపాటు జిల్లాలోని ఎస్సైలు సిబ్బంది ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లాలో 2,577, బాపట్ల జిల్లాలో 2,072 దరఖాస్తులొచ్చాయి.

సర్కిల్	దుకాణాలు	దరఖాస్తులు
గుంటూరు తూర్పు	17	646
గుంటూరు పశ్చిమ	16	601
ప్రత్తిపాడు	14	407
తెనాలి	20	439
పొన్నూరు	17	450
మంగళగిరి	24	958
తాడికొండ	19	871
మొత్తం	127	4,372

రాజధాని ప్రాంతంలో పోటీ

- తాడికొండ, మంగళగిరి, గుంటూరు నగరంలోని కొన్ని దుకాణాలకు గరిష్ఠంగా 40 వరకు దరఖాస్తులొచ్చాయి.
- తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని పలు దుకాణాలకు తక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడంపై ప్రభుత్వం ఆరా తీసింది. దరఖాస్తులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ ఉన్నతాధికారులు శుక్రవారం ఉదయం ఉన్నతస్థాయిలో సమీక్షించి అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా ప్రాంతాల్లో ఆశావహులను ఎవరైనా అడ్డుకుంటున్నారా? ఆ వివరాలు చెప్పాలని, వారితో నేరుగా ఉన్నతాధికారులు మాట్లాడతారని కిందిస్థాయి యంత్రాంగానికి ఆదేశాలు వచ్చాయి. కొంతమంది ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలకు ఫోన్లు చేసి దరఖాస్తులు పెరిగేలా సహకరించాలని అధికారులు కోరారు.
- ఫలితంగా శుక్రవారం ఒక్కరోజే గుంటూరు జిల్లాలో 1,130 మంది వ్యాపారులు దరఖాస్తు చేశారు. అత్యధికంగా తుళ్లూరు మండలంలోని ఒక్కో దుకాణానికి 95 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు, తాడికొండ ప్రాంతాల దుకాణాలకు వ్యాపారులు పోటీ పడ్డారు.
- తాజా పరిస్థితులపై ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు జిల్లా డీసీలు, ఈఎస్‌లతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని దుకాణాలపై తెలంగాణవాసులతోపాటు ప్రవాసాంధ్రులు ఆసక్తి కనబరిచారు. వివిధ వృత్తి నిపుణులు కూడా దరఖాస్తులు చేయడం గమనార్హం. కొన్ని దుకాణాలకు తమ అనుచరులే దరఖాస్తు చేస్తారని కొంతమంది ప్రజాప్రతినిధులు హుకుం జారీ చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చని, ఇందుకు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు రావడంతో చివరలో దరఖాస్తులు బాగా వచ్చాయి.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: డీఎస్సీ ఉచిత శిక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు డి.మధుసూదనరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 12 నుంచి 21వ తేదీ లోపు https://jnanabhumi.ap.gov.in లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 27న ఎంపిక చేసిన కేంద్రంలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి 85 శాతం మార్కులు, టెట్‌లో 15 మార్కులు వెయిటేజ్ ఇస్తారన్నారు. ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 22వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సామాజిక సేవ.. యువత తోవ

ఆదర్శంగా 'వసుధైక కుటుంబం-ఖాజీపేట'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

సామాజిక మాధ్యమం సద్వినియోగంతో సత్ఫలితాలను సాధిస్తున్నారు తెనాలి మండలం ఖాజీపేట గ్రామ యువత. స్థానిక వేదికల్లో క్రియాశీలక పాత్ర పోషించే మిత్ర బృందం 2016లో తమ గ్రామం కోసం 'వసుధైక కుటుంబం- ఖాజీపేట' పేరిట ఒక వాట్సప్ గ్రూపును ప్రారంభించింది. ఐకమత్యమే మహా బలం, అప్పుడే బాజీపేట సస్యశ్యామలం. ఊరంతా ఒక్కటిగా నిలవడమే మన లక్ష్యం' నినాదంతో ఈ బృందం సామాజిక సేవలోకి దిగింది. రోడ్లు, కాలువలు, వీధి దీపాలు తదితర సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియచేసి వాటి పరిష్కారానికి కృషి చేయడం, సమస్యల్లో ఉన్న వారికి తోడుగా నిల



వృద్ధురాలికి ఆర్థిక సహాయం చేస్తూ..

వడం వంటి కార్యక్రమాలతో ముందడుగు వేసింది. పది మందితో మొదలైన గ్రూపు 352 మందికి చేరింది. వీరిలో గ్రామంలో ఉన్న వారితో పాటు దేశంలోని హైదరాబాద్, బెంగళూరు, పుణె వివిధ నగరాలు, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ఐటీ, ఇతర ఉద్యోగాలు చేస్తున్న వారు ఉన్నారు. తాము గుర్తించిన అంశాన్ని గ్రూపులో చర్చించి, అర్హులకు తలా కొంత వేసుకుని వెన్నుదన్నుగా ఉంటున్నారు.

సేవలు కొనసాగుతూ: ❖ గ్రామంలో ఒక వృద్ధ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా వైద్య చికిత్స నిమిత్తం రూ.1.12 లక్షలు అందించారు. ❖ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఇద్దరికి రూ.85 వేలు సాయం చేశారు. ❖ శ్రీసీతారామ మందిర మరమ్మతులకు రూ.98 వేలు, ప్రభుత్వ బడి ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహం కోసం షెడ్డు నిర్మాణం, గ్రామంలోని విద్యార్థులు, మహిళల కోసం కోలాట శిక్షణ, గజ్జెలు అందించటం, పదో తరగతిలో 500లకు పైగా మార్కులు వచ్చిన గ్రామ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నారు. ❖ ప్రతి ఏటా విభిన్న సందర్భాల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ఇస్తున్నారు. సాధకులకు సత్కారాలతో పాటు ప్రతిభావంతులైన

ఉపాధి కల్పన తదుపరి లక్ష్యం: కార్తిక్, బాలకృష్ణ, నేతు మాధవ్, సాగర్, షణ్ముఖ, ప్రసాద్, అర్జున్, అజయ్, కృష్ణ కాంత్, విశ్వనాథ్, దామోదరరావు, తిరుమలరావు, లెనిన్, మురళీకృష్ణ, దుర్గారావు, శ్రీనివాస్, నాగరాజు, చిరంజీవి తదితరులు సభ్యులు క్రియాశీలకంగా ఉండి బృందానికి నేతృత్వం వహిస్తున్నారు. తమ గ్రూపు తరఫున గ్రామంలో ఏదైనా చిన్న పరిశ్రమను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించటం తదుపరి లక్ష్యమని, ఆ మేరకు ప్రణాళిక తయారు చేసుకుంటున్నట్లు బృంద సభ్యులు వివరించారు.

ఇంజినీరింగ్ విద్యార్థినికి ప్రతి ఏటా రూ.25 వేలు (ఇప్పటికి ముగ్గురికి అందించారు) ఇస్తున్నారు. గ్రామంలో రోడ్ల గుంతలు పూడ్చటంతో పాటు గుడి, బడి, శ్మశానంలో మొక్కలు నాటి సంరక్షణకు పూనుకోవటం, వివిధ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు.

కొవిడ్ సమయంలో మేమున్నామంటూ: కొవిడ్ సమయంలో అధిక శాతం బృంద సభ్యులు గ్రామానికి చేరుకున్న వేళ 'మేమున్నామంటూ' నిలబడ్డారు. బాధితులకు అవసరమైన వైద్య సేవలు, రవాణా సౌకర్యాలు కల్పించటం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న 40కు పైగా కుటుంబాలను గుర్తించి కొన్ని నెలల పాటు నిత్యావసరాలు అందించారు.



యువత ప్రోత్సాహంతో కోలాటం నేర్చుకున్న బాలబాలికలు

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజలకు ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని నీతిఆయోగ్ వ్యవసాయ విభాగ సభ్యులు డాక్టర్ రమేష్‌చంద్ అన్నారు. శుక్రవారం ఆయన గుంటూరు జిల్లాలోని మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో పర్యటించి దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో విలేకర్లతో మాట్లాడారు. ఏలూరు, గుంటూరు జిల్లాల్లో పర్యటించినట్లు చెప్పారు. ఏలూరులో ఎక్కువగా వరి పండించే రైతులను, గుంటూరు జిల్లాలో ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు ఉత్పత్తి చేసే వారిని కూడా కలిశామన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఏపీలో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయం, రసాయన ఎరువులు వాడకం ద్వారా చేసే సాగు విధానంలో ఉండే అనేది రైతుల్ని అడిగి తెలుసుకుంటే మొదటి విధానమే బాగుందని చెప్పారన్నారు. క్షేత్రస్థాయిలో కర్షకుల నుంచి తెలుసుకున్న సమాచారాన్ని జాతీయస్థాయిలో అందరికీ తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యవంతులైన సమాజ స్థాపన



రేవేంద్రపాడులో ప్రకృతి వ్యవసాయంలో సాగువుతున్న వరి పరిశీలిస్తున్న డాక్టర్ రమేష్‌చంద్, అధికారులు, శాస్త్రవేత్తలు

స్థల రావని, ఆరోగ్యం కోసం ఆస్పత్రులకు పెట్టే ఖర్చు కూడా తగ్గుతుందని తెలుస్తోందని రమేష్‌చంద్ తెలిపారు. ఏపీసీఆర్‌డీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సురేష్‌కుమార్ చౌదరి, అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజబీరిసింగ్, ఐఐఎఫ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ సునీల్‌కుమార్, వ్యవసాయశాఖ జేడీ షనర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సింగ్, నీతి ఆయోగ్ సలహాదారు నీలంపటేల్, వ్యవసాయశాఖ కమిషనర్ రాజశేఖర్, వ్యవసాయ, సహకారశాఖ సహాయకార్యదర్శి విజయకుమార్, ఆచార్య రంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శారదజయలక్ష్మీదేవి, సంయుక్త కలెక్టర్ భార్గవతేజ పలువురు అధికారులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తెరిపించండి

ప్రజా దర్బార్‌లో బాపట్ల జిల్లా పెద్దవారిపాలెం గ్రామస్థుల వినతి

తాడేపల్లి, న్యూస్‌టుడే: తొమ్మిది దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలను వైకాపా ప్రభుత్వం మూసి వేసిందని దానిని తిరిగి తెరిపించాలని బాపట్ల జిల్లా పర్చూరు మండలం తూర్పు పెదవారిపాలెం, యద్దనపూడి మండలం పద మర పెదవారిపాలెం గ్రామస్థులు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయా గ్రామాల ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.



మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత మహిళ

★ 2012లో వినుకొండ ఆర్టీసీ డిపోలో ఏడీసీగా పనిచేస్తూ ఆనారోగ్యంతో భర్త చనిపోయారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన కుమారుడు 2021లో జరిగిన ఘటనలో అనుమానాస్పదంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఒంటరిగా మిగిలిన తనను కోడలు ఆదరించడం లేదని ప్రజా దర్బార్‌లో మంత్రి లోకేశ్ పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన పద్దెంగుంట శేషవాణి వినతిపత్రం అందజేశారు. కుమారుడు మృతికి సంబంధించి బీమా రూ.65 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం అనుభవిస్తూ కోడలు దుర్భాషలాడి తనను అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో ఫారం మొత్తం లోపు)

నెల్లూరు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, లెగ్గిల్ ధర - 147, లైవ్ విత్ స్కిన్ - 213, విత్ స్కిన్‌లెస్ - 243.
కృష్ణా జిల్లాలో: నెల్లూరు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 లెగ్గిల్ ధర 147 లైవ్ విత్ స్కిన్ - 213, విత్ స్కిన్‌లెస్ - 243.
ఆమోదించే పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్ట్ ధర - 130, 139, 150 లైవ్ విత్ స్కిన్ - 249 విత్ స్కిన్‌లెస్ - 258.

15, 16 తేదీల్లో రెండో దశ వెబ్ ఆప్షన్లు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ (హాన్స్), బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) కోర్సుల్లో 2024-25 ఏడాదిలో మిగిలిన సీట్లకు ప్రవేశాలకు రెండో దశ ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్లు ఈనెల 15, 16వ తేదీల్లో నిర్వహించనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ జి.రామచంద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు angrau.ac.in ని చూడాలని సూచించారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు

పొన్నూరు, న్యూస్‌టుడే: భారత్-జింబాబ్వే దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టమవ్వడంతో విద్యాపరమైన నైపుణ్యాలను పెంపొందించే వేసులుబాటు ఉందని భారతదేశంలోని జింబాబ్వే రాయబారి స్టెల్లా నోకోమో పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీని శుక్రవారం జింబాబ్వే ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆదేశ రాయబారి స్టెల్లా నోకోమో మాట్లాడుతూ విద్య, పరిశోధనలతో పాటు సాంస్కృతిక మార్పిడి, వ్యవసాయ టెక్నాలజీ, పరస్పర సహకార అవకాశాల అన్వేషణ వంటి అంశాల గురించి చర్చించాలని వెల్లడించారు. యూనివర్సిటీలోని జింబాబ్వే విద్యార్థులతో ఆమె సమావేశమయ్యారు. అనంతరం విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉప కులపతి పి.నాగభూషణ్‌తో సమావేశమయ్యారు.



జింబాబ్వే ప్రతినిధులతో విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య

పెదకాకానిలో చోరీ



బీరువాను పరిశీలిస్తున్న సీఐ నారాయణస్వామి

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకానిలో ఓ ఇంట్లో దొంగలు పడి బీరువాలోని సొత్తు అంతా దోచుకుపోయారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... పెదకాకాని బొద్దురాయి బజారులోని నన్నపనేని సాంబశివరావు దంపతులు రెండు అంతస్తుల భవనంలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. తలుపులకు తాళాలు వేసి వెళ్లారు. శుక్రవారం ఉదయం పైఅంతస్తు తలుపు తెరిచి ఉంది. ఇంట్లో ఎవరూ లేక పోవడంతో పక్కింటి వారు సాంబశివరావుకు సోదరుడు కృష్ణారావు దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెళ్లి చూడగా గదులతోని బీరువా తలుపులు వేసిన తాళాలు పగలకొట్టి ఉండటంతో పాటు బీరువా తెరచి ఉంది. దీంతో హైదరాబాద్‌లోని సాంబశివరావుకు జరిగిన విషయం చెప్పి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని సీఐ నారాయణ స్వామి పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. బీరువాలోని రూ.30 వేల నగదు, రూ.17.5 లక్షల విలువైన 250 గ్రాముల బంగారు ఆభరణాలు పోయినట్లు బాధితుడి సోదరుడు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు.

'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం'

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ పేరిట ఇస్తున్న 10 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ వల్ల బీసీలకు నష్టం జరుగుతుందన్నారు. అగ్ర



మాట్లాడుతున్న కేసన శంకరరావు, నాయకులు

కుల పేదలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే వారి కోసం బడ్జెట్ కేటాయించి అభివృద్ధికి ప్రభుత్వం చేయాలేకానీ ఇలా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయడమేమిటని ప్రశ్నించారు. సమావేశంలో కుర్రా శ్రీను, వేమూరి కృష్ణ, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

12.7 మి.మీ సగటు వర్షపాతం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాను వర్షం వదలడం లేదు. రెండు రోజులుగా జిల్లాలో పలు చోట్లలో వర్షం కురుస్తూనే ఉంది. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు జిల్లాలో సగటున 12.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కాకుమాను మండలంలో 34.2 మి.మీ., పిరంగిపురం 30.2, పెదనందిపాడు 28.4, మేడికొండూరు 17.2, చేబ్రోలు 14.8, దుగ్గిరాల 12.6, వట్టిచెరుకూరు 12.6, గుంటూరు తూర్పు 12, తాడికొండ 11.8, కొల్లిపర 11.6, ప్రత్తిపాడు 10.4, తుళ్లూరు 9.7, గుంటూరు పశ్చిమ 9.4, పొన్నూరు 7.4, మంగళగిరి 3.8, పెదకాకాని 1.2, తెనాలి 1, తాడేపల్లి 0.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

తెనాలి

•తెనాలి •పొన్నూరు



నృత్యం.. అపురూపం

చేబ్రోలు, న్యూస్‌టుడే: దసరా పండగను పురస్కరించుకుని స్థానిక గాలిగోపురం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.



బోసురోడ్డు వాసవీ ఆలయంలో మహిషాసురమర్దిని



వాసవీ మాత ప్రాంగణంలో మహాకాళికాదేవి



కొత్తపేట: రూ.4 లక్షలతో అష్టలక్ష్మి అలంకారం



నందివెలుగులో..



కొల్లిపరలో..



పొన్నూరు: వాసవీ ఆలయంలో..



నిడుబ్రోలు శివాలయంలో..



పెదకాకానిలో..

శక్తిస్వరూపిణి..
మహిషాసురమర్దిని

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు తొమ్మిదో రోజు శుక్రవారం తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిషాసురమర్దిని, మహాకాళికాదేవి, మహాలక్ష్మి తదితర అలంకారాల్లో అమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలు చోట్ల చండీహోమం నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు చేశారు.

– న్యూస్‌టుడే, బృందం



పొన్నూరు: కుంకుమ పూజలో మహిళలు

సమష్టి కృషితోనే సత్ఫలితాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: యాజమాన్యం, సిబ్బంది సమష్టి కృషితోనే సత్ఫలితాలు సాధ్యమని తహసీల్దార్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కొలకలూరులో ఎస్‌ఫోర్‌హెల్త్‌కేర్ సొల్యూషన్స్‌లో శుక్రవారం నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన పాల్గొని సిబ్బందికి పండుగ బహుమతులు అందించారు.

సరసమైన ధరకు నూనెలు



తెనాలి రైతు బజార్‌లో వినియోగదారులకు నూనె ప్యాకెట్లు అందిస్తున్న డీఎస్‌వో పద్మ



పొన్నూరు రైతుబజారులో వంట నూనెను మహిళకు అందజేస్తున్న కూటమి నేతలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వినియోగదారులకు అందుబాటులో ధరల్లో నూనెలు అందించటానికి మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవ తీసుకుని వ్యాపారులతో మాట్లాడారని జిల్లా పౌరసరఫరాల అధికారిణి కోమలి పద్మ తెలిపారు. తెనాలి రైతు బజార్‌లో శుక్రవారం నూనెల విక్రయాలను ఆమె ప్రారంభించారు. పామాయిల్ ప్యాకెట్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124 అందుబాటులో ఉంటాయన్నారు. సీఎస్‌డీటీ మూర్తి, రైతు బజార్ పర్యవేక్షణాధికారి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికే అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మాదాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని 6వ వార్డులోని రైతుబజారులో తక్కువ ధరకే వంట నూనె విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని అమలు చేయకుండా మాటలతోనే మభ్య పెట్టిందని విమర్శించారు. రైతుబజారులో రాయితీ ధరపై టమాటాను అందించామని పేర్కొన్నారు.

బాలికా వివాహాలు అరికట్టాలని ర్యాలీ

చేబ్రోలు, న్యూస్‌టుడే: బాలికల వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని క్రాప్ సమన్వయకర్త వెంకయ్య అన్నారు. మండలంలోని శేకూరులో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికలపై జరిగే అత్యాచారాలు, అనర్థాలను నివారించాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అనంతరం బాలికలతో కలసి ర్యాలీ నిర్వహించారు. బాలల పంచాయతీ సభ్యులు మేఘన, జ్యోతి పాల్గొన్నారు.

మెరుగైన విద్యా విధానం అవసరం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఒక్క ఉపాధ్యాయుడిని నియమించని గత ప్రభుత్వం జీవో నంబరు 117తో 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయటం ద్వారా ప్రాథమిక పాఠశాలలు మూతబడే స్థితికి చేరాయని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాదరావు పేర్కొన్నారు. తెనాలిలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉద్యమ అధ్యయన తరగతుల్లో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడి మెరుగైన విద్యా విధానాలను అమలు చేయాలని సూచించారు. సంక్షోభంలోని ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపు ఇచ్చారు. జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు పుట్టా జనార్దనరావు అధ్యక్షత వహించగా కె.బసవలింగారావు, షేక్.జిలాని, మహమ్మద్ ఖాలిద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, పూర్ణచంద్రరావు, లక్ష్మయ్య, ఏసుబాబు, అరుణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాండురంగవరప్రసాదరావు, పక్కన నాయకులు

ఉత్సాహం.. నాటకాల ప్రదర్శన

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: కళలకాణాచి (తెనాలి), వేదగంగోత్రి ఫౌండేషన్ (విజయవాడ) సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన జాతీయ స్థాయి నాలుగో పద్య, సాంఘిక నాటకాల, నాటికల పోటీలు, వీణా, దివంగత నటుల, దర్శకుల జాతీయ రంగస్థల పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ క్రమంలో శుక్రవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రదర్శించిన గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి సాంఘిక నాటకం 'ఇది అతని సంతకం' సందేశాన్ని పంచింది. శ్రీకాకుళం లలితశ్రీ కళాసమితి వారి మతమా! మానవత్వమా!, హైదరాబాద్ యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ వారి 'నా శత్రువు' సాంఘిక నాటిక వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఉండటంతో సభికులు లీనమై వీక్షించారు. కళల కాణాచి తెనాలి అధ్యక్షుడు బుర్రా సాయిమాధవ్ నటీనటులకు నగదు పురస్కారంతోపాటు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కళల కాణాచి ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్, కోశాధికారి దేవరపల్లి భవాని, పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి, చెరుకుమల్లి సింగారావు, అయినాల మల్లేశ్వరరావు, గరికపాటి సుబ్బారావు, గోగినేని కేశవరావు పాల్గొన్నారు.



మతమా! మానవత్వమా! నాటికలోని ఓ సన్నివేశం

విజయ దశమి శుభాకాంక్షలు

Advt Spl. Feature

శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి



త్రిపురాత్రయంలో శ్రీ బాలాత్రిపురసుందరీదేవి మొదటిది. బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. ఈమెను ధ్యానిస్తేనేదుర్గాదేవి సంతోషిస్తుంది. సకల భక్తి పూజలకీ ఉపాసనలకీమూలమైన శ్రీ బాలాదేవి ముగ్ధమనోహరమైన జగన్మోహనాతారాన్నిపవిత్రమైన ఈ శరన్నవరాత్రులతో దర్శించి ఆమె అనుగ్రహాన్నిపొందితే సంవత్సరం పొడవునా మనం అమ్మవారికి చేసే,చేయించుకునే పూజలన్నీ సత్ఫలితాన్ని సత్వర ఫలితాన్ని ఇస్తాయని నమ్మిక, శ్రీచక్రంలో మొదటి అమ్నాయంలో ఉండే మొదటి దేవత బాలాదేవి

శ్రీ గాయత్రీదేవి



సకలమంత్రాలకీ మూలమైన శక్తిగా వేదమాతగాప్రసిద్ధిగాంచిన శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల,ధవళ, వర్ణాలతో ప్రకాశిస్తూ పంచముఖాలతో దర్శనమిచ్చేసంధ్యావందన అధిష్ఠాన దేవత, శ్రీ గాయత్రీదేవి మంత్రప్రభావం ఎంతో గొప్పది. "గాయంతాం రయతీత గాయత్రి"గాలంటూ గానం చేసేవారిని (తనరూపాన్ని)రక్షించేది అని.గాయత్రికి పేరు. అలాగే చాందోగ్యోపనిషత్తులో "వాగ్వైగాయత్రీ" అంటే మనంమాట్లాడే వాక్కే గాయత్రీ అనే అర్థం చెప్పబడింది.

శ్రీ అన్నపూర్ణాదేవి



అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వ జీవనాధారంఅటువంటి అన్నాన్ని ప్రసాదించేది శ్రీ అన్నపూర్ణాదేవి. నిత్యాన్నదానేశ్వరిగా నిటాలాక్షప్రాణేశ్వరిగా అన్నపూర్ణాదేవితనబిడ్డమైన మనకే గాక సకల జీవరాశులన్నింటికి ఆహారాన్నిప్రసాదిస్తుంది. ఆమెనే కాశీ అన్నపూర్ణ అని పిలుస్తారు. ఈజీవకోటి సశించిపోకుండా కాపాడుతుంది. ఇలా జీవకోటికి ఆహారాన్నందించే అన్నపూర్ణాదేవి నిజనివాసం వారణాసిక్షేత్రం.

"బిక్షాందేహి కీపావలంబన కరీ మాతా అన్నపూర్ణేశ్వరీ"

శ్రీ మహాలక్ష్మీ దేవి



శ్రీ కనకదుర్గమ్మ త్రిశక్తుల్లో ఒకటైన మహాలక్ష్మి స్వరూపిణి 1.సత్యలక్ష్మి, 2. భోగలక్ష్మి, 3.రాజ్యలక్ష్మి, 4. యోగలక్ష్మి, 5.విద్యాలక్ష్మి, 6.సౌభాగ్యలక్ష్మి, 7.అమృతలక్ష్మి 8.కామ్యలక్ష్మి అనేఎనిమిది విధాలుగా మహాలక్ష్మీదేవి కనిపిస్తుంది. అంతేకాదు, 1.ధనలక్ష్మి, 2. ధాన్యలక్ష్మి, 3. ధైర్యలక్ష్మి, 4.విజయలక్ష్మి, 5.ఆదిలక్ష్మి, 6. విద్యాలక్ష్మి, 7. గజలక్ష్మి, 8.సంతానలక్ష్మి, అనిమరొక ఎనిమిది రకాల అష్టలక్ష్ములు కూడా లోకంలో ప్రసిద్ధమయ్యాయి. దుర్గమ్మఆలయ కుడ్యాలలో అష్టలక్ష్మి విగ్రహాలను అందంగా ప్రతిష్ఠించారు.

శ్రీ సరస్వతీ దేవి (మూలానక్షత్రం)



చదువుల తల్లి సరస్వతీదేవి మానవులకు సకలవిద్యలనూప్రసాదించి వారిలో జ్ఞానదీపాన్ని వెలిగించే విద్యాశక్తి, సరస్వతిఅమ్మవారి జన్మనక్షత్రమైన మూల నక్షత్రం రోజున చేసేఅలంకారానికే ఎక్కువ ప్రాధాన్యత ఏర్పడింది. ఆ కారణంగాలక్షలాది మంది ప్రజలు అమ్మను దర్శించి ఆమె అనుగ్రహాన్నికొనుకగా తీసుకువెళ్లాలని ఆశతో వస్తారు. ప్రభుత్వం వారుమూలనక్షత్రం రోజున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

శ్రీ లలితా త్రిపురసుందరీదేవి



త్రిపురాత్రయంలో రెండవ శక్తి ఈ లలితాదేవి బ్రహ్మ, విష్ణు,మహేశ్వరుల కన్నా పూర్వం నుంచి ఉన్నది. కాబట్టేత్రిపురసుందరి అని పిలువబడుతోంది. ఈ లలితాత్రిపురసుందరి శ్రీ చక్ర అధిష్ఠానశక్తిగా, పంచదశాక్షరి మహామంత్రాధిప దేవతగా తనను కొలిచే భక్తులను ఉపాసకుల్నిఅనుగ్రహిస్తుంది. శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలోఆదిశంకరాచార్యచే ప్రతిష్ఠితమైన శ్రీ చక్ర మహాయంత్రం ఏదైతే వుందో, ఆశ్రీచక్రానికి అధిష్ఠాన దేవత కూడా ఈ లలితా త్రిపుర సుందరీదేవే.

శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి)



అశ్వయుజ శుద్ధ అష్టమి నాడు అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గతుల్ని నాశనం చేసిదుర్గాదేవి " దుఃఖేన గుంతు శక్యతే ఇతి దుర్గా" అనిఅంటారు. అటువంటి శక్తి స్వరూపిణి దుర్గాదేవి అష్టమి తిథిరోజున రురుకుమారుడైన దుర్గముడు అనే రాక్షసుణ్ణిసంహరించింది. కాబట్టే లోకంలో దుర్గా అని కీర్తించబడింది.ఆ అష్టమి దుర్గాష్టమి అని ప్రసిద్ధి పొందింది. మహాకాళి,మహాసరస్వతి, మహాలక్ష్మిలకు దుర్గాదేవిని మూలపుటమ్మగా తొలుస్తారు.

శ్రీ మహిషాసురమర్దినీదేవి



మహిషాసురుడి వల్ల తీవ్రమైన కష్టాలు పడుతున్న ఇంద్రాది దేవతలంతా తమ తమ శరీరాల్లోంచి దివ్య తేజస్సుల్ని బైటికి ప్రసరించారు. ఆ తేజస్సులన్నీ కలిసిపోయి ఒక దివ్య తేజోమూర్తి పుట్టింది. ఆతేజోమూర్తికి వివిధ దేవతలంతా తమ తమ ఆయుధాల్ని సమర్పించారు. హిమవంతుడు తనవంతుగా ఒకసింహాన్ని ఆ తల్లికి వాహనంగా ఇచ్చాడు. అలా సింహవాహినిగా రూపొందిన ఆ శక్తి వికటాట్టహాసం చేసి, మహిషాసురుడి సేనాపతులైన రాక్షసులందరినీ సంహరించింది. ఆ తరువాత యుద్ధంలో దేవి అవలీలగా మహిషాసురుణ్ణి సంహరించి అదే స్వరూపంతో ఇంద్రకీలాద్రిమీద వెలిశారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవి



అశ్వయుజ శుద్ధ దశమి రోజున అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. మహాత్రిపుర సుందరి, శ్రీచక్రఅధిష్ఠాన దేవత ఈమె. శ్రీ లలితాదేవినే రాజరాజేశ్వరిగాకొలుస్తారు. పరమశాంత స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూఇక్షు ఖండాన్ని (చెరకుగడ)చేతిలో ధరించి ఒకచేత అభయముద్రను చూపిస్తూ దర్శనమిస్తుంది. అపరాజితాదేవి స్వరూపమైన రాజరాజేశ్వరీదేవిని దర్శించినవారికి అపజయమే ఉండదని నమ్మిక.

"చిద్రూపి పరదేవత భగవతి శ్రీ రాజరాజేశ్వరి"

వరదతో చివరికి ఏమీ మిగల్లేదు



గతనెలలో వచ్చిన వరదలకు తెనాలి మండలం నేలపాడులో వరి పంట పొలాలు పక్షం రోజులకు పైగా నీట మునిగాయి. మొక్కలు చాలా మేరకు దెబ్బతిన్నాయి. పెట్టుబడులు కూడా రావని భావించిన బుర్రిపాలెనికి చెందిన రైతు శంకర్ ఇటీవల అదే చేలో వరి నారు పోయగా.. నాట్లు వేసేందుకు తగ్గట్టు పెరగాయి. ట్రాక్టర్‌తో దెబ్బతిన్న తన 14 ఎకరాల్లోని అరకొర వరి మొక్కలను పొదలపడితే ట్రాక్టర్ ద్వారా దమ్ము చేయించారు. మరోసారి వరినాట్లు వేసేందుకు రైతు సన్నద్ధమవుతున్నారు. -న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

ఇద్దరు బాలికల అదృశ్యం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇద్దరు బాలికలు అదృశ్యమైన ఘటనపై శుక్రవారం నగరంపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జిల్లాపరిషత్ ప్రాంగణంలోని బాలల సంరక్షణ కేంద్రం నుంచి గురువారం రాత్రి 17 ఏళ్ల బాలిక, 15 ఏళ్ల బాలిక గోడదూకి వెళ్లారని, వారికోసం వెతికినా ఆచూకీ లేదని సంరక్షణ కేంద్రం పర్యవేక్షకురాలు జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరనాయక్ తెలిపారు.

20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం



సింహ కియా కార్ల షోరూమ్ ప్రారంభిస్తున్న మంత్రి లోకేశ్

తాడేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే టీసీఎస్‌ను తీసుకొచ్చి పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం తమ లక్ష్యమన్నారు. గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని చెప్పిన వారి నుంచి తిరిగి పెట్టుబడులు పెట్టే విధంగా ఒప్పిస్తామన్నారు. టీసీఎస్, రిలయన్స్ అనేక సంస్థలు నేడు ఏపీ వైపు చూసే పరిస్థితి వచ్చామన్నారు. తాడేపల్లి మండలం కొలనుకొండ వద్ద ఓ కార్ల షోరూమ్‌ను ఆయన శుక్రవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. వినుకొండ కదప జిల్లా అనంతపురంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడి, కియా సంస్థ ద్వారా దాదాపు 15 వేల ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రానికి కియారు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండమన్నారు. సింహ మోటార్స్ ప్రపంచంలో నాలుగు షోరూమ్‌లు ప్రారంభించిందని తెలిపారు. జగన్ రెడ్డి తరిమేసిన పరిశ్రమలను రాష్ట్రానికి మళ్లీ తిరిగి తీసుకొస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. టీసీఎస్‌ను తానే తీసుకొచ్చినట్లుగా జగన్ రెడ్డి తన ఆత్మ చెప్పించిందేమోనని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు కియా మోటార్స్‌ను ఏపీకి తీసుకొస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదుకోసం లెటర్ రాసారంటూ జగన్‌రెడ్డి మాట్లాడారని, నేడు టీసీఎస్ విషయంలో జగన్ ఆత్మ చెప్పిస్తుందన్నారు. 2014-19 మధ్య 44 వేల పరిశ్రమలు ఏర్పాటుతో పాటు 8 లక్షల ఉద్యోగాలు చంద్రబాబు కల్పించినట్లు స్వయంగా వైకాపా ప్రభుత్వమే శాసనమండలిలో అంగీకరించిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ ప్రజల్లోకి వెళ్లానంటే వెళ్లొచ్చని, దానికి ఎవరు అడ్డు చెప్పరని తెలిపారు. ఆయన హయాంలో చేసిన విధంగా తాము గేట్లకు తాళ్లుకట్టబోమని ఎద్దేవా చేశారు. కాని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వరద సాయంపై వైకాపా దుష్ప్రచారం చేస్తుందని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. ఫేక్ న్యూస్ ప్రచారంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖామంత్రి పార్థసారధి, ఎమ్మెల్యేలు వెంకట్రావు, కుమార్ రాజా, శ్రీనివాసరావు, కియా సౌత్ రీజియన్ మేనేజర్ జంగోరియూ, ఛైర్మన్ రాహుల్ వెంకటసుబ్బయ్య, పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మన్ అబ్దయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బాలకుటీర్ విరాళం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వరద బాధితులకు శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ విద్యా సంస్థలు రూ.5 లక్షల విరాళం ఇచ్చాయి. యాజమాన్యం, విద్యార్థులు కలిసి ఈ మొత్తం అందజేయగా.. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 లక్షలు, 'ఈనాడు' సహాయ నిధికి రూ.2 లక్షలు, కలెక్టర్‌కు రూ.ఒక్క వంతున అందజేసినట్లు బాలకుటీర్ విద్యా సంస్థల వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ నన్నపనేని మంగాదేవి తెలిపారు. ఇప్పటికే ఉన్న బాధితులకు ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారని, తాము కూడా ఈ సేవలో భాగస్వాములు అయ్యామన్నారు.

ఎస్సీ వర్గీకరణ జరగాలని దేవుళ్లను వేడుకుంటాం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవాలయాలను సందర్శించి ఎస్సీ వర్గీకరణ జరగాలని దేవుళ్లను వేడుకుంటామని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు. దుర్గాష్టమి సందర్భంగా గుంటూరు అరండల్‌పేట శివాలయంలో దుర్గాదేవికి పట్టు వస్త్రాలు సమర్పించి మాదిగ వర్గీకరణ జరగాలని పూజలు నిర్వహించారు. మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ 'కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ జరుగుతుందన్న నమ్మకముంది. వర్గీకరణకు మాల సోదరులు పెద్ద మనసుతో సహకరించాలని వేడుకున్నారు. వర్గీకరణ జరిగితే దళితులు అభివృద్ధి చెందుతారు. అన్ని రాజకీయ పార్టీలతో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ సెమినార్ నిర్వహిస్తాం. చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ చేసే బలాన్ని ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నాం. ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించారు. పవన్ కల్యాణ్, పురందేశ్వరి సహకారం అందిస్తున్నారు. అమరావతి రాజధాని త్వరగా పూర్తి కావాలని దుర్గామాతను కోరుకున్నా..' అని వివరించారు. కార్యక్రమంలో సింపుర్ల శ్రీధర్, కొండముడి భగవాన్‌దాస్, దర్శనపు శ్రీనివాస్, రామకృష్ణ, జోసఫ్, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

జారితే.. ఇంతే సంగతులు!

వైకాపా పాలనలో నిర్వహణ లేక సీడ్ యాక్సెస్ రహదారి ఎలా దెబ్బతిందో ఈ చిత్రాలే నిదర్శనం. ఈ రోడ్డుకు రెండువైపులా ఉన్నదుర్భాగాల్లో వదిలేసిన పైపులైను పనుల కారణంగా లోయలా మారిపోగా.. గోతులు ఏర్పడ్డాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి మరింతగా కిందకు జారిపోయి ఆ గోతుల్లో నీరు చేరింది. దీనివల్ల రహదారి మరింతగా దెబ్బతింటోంది. అంచుల వెంబడి పగుళ్లు వస్తున్నాయి. రోడ్డు పక్కగా వెళ్లే ప్రయాణాలు జరగడం భయం. ప్రస్తుతం ముళ్లపొదల తొలగింపు పనులు కొలిక్కి వచ్చాయని, తర్వాత రహదారుల మరమ్మతులు చేపడతామని అధికారులు చెప్పారు. - ఈనాడు, గుంటూరు



సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద ప్రమాదకరంగా సీడ్ యాక్సెస్ రోడ్డు



ఉద్దండరాయునిపాలెం సమీపంలో ప్రధాన రహదారి పగుళ్లతో కుంగిపోయి..

హోరాహోరీగా కబడ్డీ పోటీలు

మంగళగిరి, న్యూస్‌టుడే: విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ సహకారంతో మంగళగిరి కాశీమాత ఆలయ సమీపంలోని జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మూడో రోజుకు చేరాయి. వివిధ జట్ల మధ్య లీగ్ నాకౌట్ పద్ధతిలో పోటీ హోరాహోరీగా సాగుతోంది. పురుషుల విభాగంలో ప్రకాశంపై తూర్పుగోదావరి, అనంతపురంపై గుంటూరు, మహిళా విభాగంలో గుంటూరుపై విజయనగరం, ప్రకాశంపై చిత్తూరు, విశాఖపట్నం శ్రీకాకుళం జట్లు గెలుపొందాయి. ఈనెల 12వ తేదీ సెమీ ఫైనల్స్ జరుగనున్నాయి. ఫైనల్లో గెలుపొందిన జట్లకు నగదు బహుమతులు అందజేయనున్నారు.



పోటీల్లో తలపడుతున్న కబడ్డీ జట్లు

'వైకాపాను చిత్తుగా ఓడిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు'

బాపట్ల, న్యూస్‌టుడే: రానున్న ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా-జనసేన-భాజపా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించి శాసనమండలికి పంపించాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. డిగ్రీ, డిప్లొమా, ఉన్నత చదువులు పూర్తి చేసిన వారు ఈనెల 31 లోగా పట్టభద్రుల ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కూటమి పార్టీల ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాయితీ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని కేసు

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాయితీ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని శుక్రవారం సాయంత్రం కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని మందపాడు నుంచి చౌక బియ్యం అక్రమంగా పేరేచర్ల తరలిస్తున్నారని అధికారులకు సమాచారం అందడంతో దాడి చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన రెండు ఆటోలు అటుగా వెళ్తున్న వాటిల్లో పరిశీలించగా రాయితీ బియ్యం కనిపించాయని తెలిపారు. వాటిల్లో 50 కేజీల బరువు గల 45 బస్తాలు బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్నారు. ఆటోలు, బియ్యం స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. తాడికొండ నియోజక వర్గ పౌర సరఫరాల శాఖ అధికారి దేవరాజ్ ఫిర్యాదు మేరకు మందపాడుకు చెందిన చౌక ధరల దుకాణం నిర్వాహకుడు కోవూరి వేళాంగిణి, అదే గ్రామానికి చెందిన ఎండీయూ ఆపరేటర్లు బుడ్డా సాంబశివరావు, దేవరకొండ గోపికృష్ణ, సహాయకుడు అప్పికట్ల సుమంత్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



పట్టుబడిన పౌర సరఫరాల శాఖకు చెందిన ఆటోలు

మహిష మర్ద్దిని.. మహిత వర్ధిని



మది నిండా జగన్మాత





పరాశక్తికి ప్రణామాంజలి




ఆది దేవతకు అభినయాంజలి





ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు ఆఖరి దశకు చేరాయి. ఉత్సవాల తొమ్మిదో రోజు శుక్రవారం.. మహిషాసురమర్దినిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సహజ స్వరూపం ఇదే. అష్టభుజాలతో సింహవాహనంపై కూర్చుని దుష్టుడైన మహిషాసురుడిని సంహరించి.. దేవతలు, రుషులు, మనుషులను కాపాడిన దేవతగా ఆపదలను తొలగించిన అమ్మగా మహిషాసురమర్దిని రూపంలోని దుర్గమ్మను భక్తులు కొలుస్తుంటారు. మహిషాసుర మర్దిని రూపంలోని అమ్మను దర్శించుకుంటే సకలదోషాలు తొలగిపోయి.. ధైర్యం, స్థైర్యం, విజయాలు సిద్ధిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఉదయం 4 గంటల నుంచి రాత్రి 11 వరకూ భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గగుడిలో దసరా ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. నేడు చివరి రోజు దసరా సందర్భంగా దుర్గమ్మ రాజరాజేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తుంది.



ఆకట్టుకున్న డ్రోన్ షో



అమ్మ సన్నిధిలో భక్తుల సందడి



దేవస్థానం ఏర్పాటు చేసిన వస్త్ర ప్రసాద విక్రయ కేంద్రం

చూసిన కనులదే భాగ్యం



భక్తజన వెల్లువ



కళాంజలి



కృష్ణమ్మకు హారతి



అపురూపం అమ్మ దర్శనం



సువాసినీ.. నమస్తుభ్యం



అమ్మ స్మరణ.. దీక్ష విరమణ

నేటి అలంకారం | శ్రీ రాజరాజేశ్వరీ దేవి

అంబాశాంభవి చంద్రమౌళిరబలాపర్ణా ఉమాపార్వతీ
కాళీహైమవతీ శివాత్రినయనీ కాత్యాయనీ భైరవీ
సావిత్రీ నవయౌవనా శుభకరీ సామ్రాజ్యలక్ష్మీప్రదా
చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆశ్వయుజశుద్ధ దశమి అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. స్వరూపిణీ మహాత్రిపురసుందరీ, శ్రీ చక్ర అధిష్ఠాన దేవత ఈ రాజరాజేశ్వరీదేవి. దేవీ నవరాత్రుల్లో తొమ్మిది రోజులు ముగిసిన తరువాత జరుపుకొనే విజయదశమి, అపరాజితాదేవి పేరుమీద ఏర్పడిందని పండితులంటారు. ఆది ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గాదేవి వివిధ కల్పాలలో నానావిధ దుష్టదనుజుల్ని, వివిధ రూపాలు ధరించి సంహరించి లోకానికి ఆనందాన్ని కలిగించింది. ఇలా ఎక్కడా ఆమెకి అపజయమే లేదు కాబట్టి ఆమె అపరాజితా అయ్యింది. ఎప్పుడూ విజయాన్ని సాధించేది కాబట్టి విజయా అని కూడా పిలుస్తాం. అత్యంత మహిమోపేతమైన శ్రీచక్ర అధిష్ఠాన దేవత శ్రీ లలితాదేవే రాజరాజేశ్వరి. శ్రీమన్మణిద్వీప శ్రీనగరస్థిత చింతామణి గృహం ఆమె నివాసమట. అక్కడ ఆమె సమస్తాంగాయుధావరణ నిత్యామ్నాయ పరివార దేవతా సహితంగా శ్రీ మహాకామేశ్వరుడి అంకాన్ని నిలయంగా చేసుకుని ఉంటుందట. అటువంటి ఆదిపరాశక్తి మహా త్రిపురసుందరి శ్రీ రాజరాజేశ్వరి పరాభట్టారికా దేవి. పరమశాంత స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ ఇక్షుఖండాన్ని (చెరకుగడ) చేతిలో ధరించి ఒక చేత అభయముద్రని చూపిస్తూ ఈ దసరా మహోత్సవాల్లో మనకి దర్శనమిస్తుంది. అపరాజితాదేవి స్వరూపమైన రాజరాజేశ్వరీదేవిని దర్శిస్తే అపజయమే ఉండదు.



విశాఖను టాప్-5 నగరాల్లో నిలుపుతాం

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మంత్రి లోకేశ్ హామీ



మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఈనాడు, అమరావతి: విశాఖపట్నానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. ఉండవల్లి నివాసంలో లోకేశ్‌తో శుక్రవారం ఆయన భేటీ అయ్యారు. విశాఖకు టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ తెచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ నగరం, పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. 'బీచ్ రోడ్డును వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుంది. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమయ్యే నాటికి ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లైఓవర్లు సమాంతరంగా అభివృద్ధి చేయాలి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు రూపొందించాలి. త్వరగా మెట్రో ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడండి' అని లోకేశ్‌ను గంటా కోరారు. విశాఖను దేశంలోనే టాప్-5 నగరాల్లో ఒకటిగా నిలపనున్నట్టు ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. వచ్చే నెల నుంచి పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

రూ. 225 కోట్ల స్థలం.. రూ. 15 లక్షలకే

ఎలా కట్టబెట్టారు?

- శారదా పీఠానికి కేటాయించిన భూములపై పునఃపరిశీలన

ఈనాడు, విశాఖపట్నం: గత వైకాపా ప్రభుత్వం కారుచౌకగా అప్పగించిన విలువైన భూములపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వాటిని ఏ ప్రాతిపదికన కట్టబెట్టారో పరిశీలిస్తోంది. ముఖ్యంగా విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలోని శారదా పీఠానికి భీమిలి మండలం కొత్తవలసలో ఎకరం రూ. లక్ష చొప్పున 15 ఎకరాలు కేటాయించారు. బహిరంగ మార్కెట్‌లో అక్కడ ఎకరం రూ. 15 కోట్ల వరకు ఉంది. అంటే ఆ భూమి మొత్తం విలువ రూ. 225 కోట్లు. అంతటి విలువైన స్థలాన్ని కేవలం రూ. 15 లక్షలకే నాటి వైకాపా ప్రభుత్వం అప్పగించింది. దీనిపై పునఃపరిశీలన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నివేదిక కోరింది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతిని జగన్‌కు రాజగురువుగా పలువురు భావించారు. ఈ నేపథ్యంలో వేద విద్యాలయం ఏర్పాటు పేరుతో సముద్ర తీరానికి సమీపంలో ఉన్న ఆ భూములపై దృష్టి సారించారు. గురువు కోరిందే తడవుగా 2021లోనే భీమిలికి సమీపంలో సర్వే నంబరు 102/2లో 7.70 ఎకరాలు, 103లో 7.30 ఎకరాలు.. మొత్తం 15 ఎకరాలు కేటాయించారు. వీటిని రూ. 22.5 కోట్లకు కేటాయించొచ్చని నాటి ప్రభుత్వానికి నివేదిక వెళ్లింది. అవేమీ పట్టించుకోని అప్పటి ప్రభుత్వ పెద్దలు కేవలం రూ. 15 లక్షలకు కారుచౌకగా అప్పగించేశారు. పీఠానికి స్థలం కేటాయించడంతోనే వైకాపా ప్రభుత్వం ఆగలేదు. కింద నుంచి నేరుగా కొండ మీదకు రోడ్డు వేస్తే విమర్శలు వస్తాయని.. అదేచోట విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)కు 50 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చింది. అలా పీఠం స్థలం మీదుగా అక్కడికి రోడ్డు నిర్మించడం గమనార్హం. ఎన్నికలకు ముందు ఈ ఏడాది జనవరిలో ఆ భూములను వేద పాఠశాలకు కాకుండా వాణిజ్య, నివాస, రెవెన్యూ అవసరాలకు ఉపయోగించుకునేలా పాత ఉత్తర్వులను సవరించి ఇవ్వాలని సీఎంకు పీఠం లేఖ రాసింది. అమలుకు అడుగులు వేసినా.. మార్పులు మాత్రం చేయలేదు.



శారదా పీఠానికి కేటాయించిన భూములివే

తుది నిర్ణయంపై

శారదా పీఠానికి కేటాయించిన స్థలంపై తుది నిర్ణయం తీసుకోవాలని కొద్ది రోజుల కిందట భూపరిపాలన శాఖ ప్రధాన కమిషనర్‌కు విశాఖ జిల్లా కలెక్టరు నివేదిక పంపారు. అక్కడ స్థల ప్రాధాన్యం.. ఏ అవసరాలకు వినియోగించొచ్చు, గతంలో పీఠానికి ఎకరం ఎంతకు కేటాయించారు, అప్పటి అధికారులు ఎంతకు ఇవ్వొచ్చని ప్రతిపాదించారు వంటి వివరాలు పొందుపర్చినట్లు సమాచారం. గతంలో విశాఖ జిల్లాలో ప్రజావసరాల పేరుతో కేటాయించిన భూములను ప్రస్తుతం ఏవిధంగా వినియోగిస్తున్నారన్న వివరాలతోపాటు మధురవాడలో ఉపాధి అవసరాలకు కేటాయించిన ఒక స్థలాన్ని ప్రస్తుతం ఆతిథ్యరంగ సేవలకు వినియోగిస్తున్న వైనాన్ని ఉదహరించినట్లు తెలిసింది.

జరిమానా విధించేందుకు కారణాలు నమోదు చేయాలి

- ఆదాయపు పన్నుశాఖ అధికారులకు స్పష్టం చేసిన హైకోర్టు
- రూ.6.65 కోట్ల జరిమానా విధింపు ఉత్తర్వుల రద్దు

ఈనాడు, అమరావతి: అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లో సంతృప్తికరమైన కారణాలను నమోదు చేయకుండా ఆదాయపు పన్ను చట్టం ప్రకారం జరిమానా విధించడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఓ వ్యాపారికి రూ.6.65 కోట్ల జరిమానా విధిస్తూ సంయుక్త కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిన ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఆదాయపు పన్ను చట్టంలోని ఓ సెక్షన్ నిబంధనలకు విరుద్ధంగా అమరేందర్ అనే వ్యాపారి రూ.6.65 కోట్లను నగదు రూపంలో రుణంగా తీసుకున్నారని.. అంతే మొత్తంలో అధికారులు జరిమానా విధించారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మదింపు(అసెసింగ్) అధికారి జరిమానా విధించేందుకు గల కారణాలను నమోదు చేయకుండా అసెస్‌మెంట్ ఉత్తర్వులను సంయుక్త కమిషనర్‌కు పంపారని అన్నారు. వాటి ఆధారంగా సంయుక్త కమిషనర్ రూ.6.65 కోట్ల జరిమానా విధించారని, ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. జరిమానా విధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది.



పట్టుబడిన గంజాయి

అదుపుతప్పిన కారులో.. 538 కేజీల గంజాయి

- నిందితుల పరారీ



గుంతలో కూరుకుపోయిన కారు

పాడేరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం చింతలవీధి కూడలి వద్ద శుక్రవారం భారీఎత్తున గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి గంజాయి తరలిస్తున్న ఓ వాహనం తెల్లవారుజామున చింతలవీధి గ్రామంలోని రోడ్డు పక్కన ఓ రేకుల ఇంట్లోకి దూసుకెళ్లి గుంతలో దిగబడింది. ఎంత ప్రయత్నించినా కారు బయటకు రాకపోవంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న పాడేరు పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని పరిశీలించారు. కారులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దాన్ని బయటకు తీసి తూకం వేయగా 538 కేజీల గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని సీఐ దీనబంధు తెలిపారు. కారుతో పాటు గంజాయిని పాడేరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిన సరకు విలువ రూ.27 లక్షల వరకు ఉంటుందని సీఐ పేర్కొన్నారు. పాడేరు ఎస్సై సూర్యనారాయణ, వీఆర్‌ఓ రాముడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఫ్రీహోల్డ్' భూముల రిజిస్ట్రేషన్లలో మూడోవంతు అక్రమాలే

- అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో గోల్‌మాల్
- వైకాపా పాలనలో అక్రమాలపై కొనసాగుతున్న పరిశీలన
- రద్దుపై న్యాయనిపుణులతో సంప్రదింపులు

ఈనాడు, అమరావతి: ఫ్రీ-హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు నిత్యం బయటపడుతూనే ఉన్నాయి. నిషిద్ధ జాబితా నుంచి తప్పించిన లక్షల ఎకరాల్లో.. 25,230 ఎకరాలకు సంబంధించి జరిగిన రిజిస్ట్రేషన్లలో మూడోవంతు నిబంధనలకు వ్యతిరేకంగా జరిగినట్లు తేలింది. వీటిని రద్దు చేసే క్రమంలో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం న్యాయనిపుణులను సంప్రదిస్తోంది. అన్నమయ్య జిల్లాలో 2,097 ఎకరాలు, చిత్తూరు-1,101, ప్రకాశం-651, తిరుపతి-592, నంద్యాల జిల్లా-442 ఎకరాలను నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు చేసేశారు. పేదలకు భూములు కేటాయించిన తరవాత 20 ఏళ్లు దాటితేనే ఫ్రీహోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలి. నాటి వైకాపా పాలనలో నేతల సిఫార్సులతో ఇలాంటి నిబంధనలను తుంగలో తొక్కేశారు. నాటి వైకాపా పాలనలో నిషిద్ధ జాబితాలోని భూములకు యజమాన్య హక్కులు కల్పించారు. ఎసైన్డ్ భూములు, ఇనాం భూములు, చుక్కల భూములు, షరతులున్న భూముల కింద మొత్తం 13,59,804 ఎకరాలను నిషిద్ధ జాబితా (22ఏ) నుంచి నాటి వైకాపా ప్రభుత్వం తొలగించింది ఇందులో ఇప్పటివరకు...1.14 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా తప్పించారు. వీటిని మరోమారు పరిశీలిస్తుండగా.. రిజిస్ట్రేషన్లు జరిగిన వాటిలోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. వీటి విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ఇప్పుడు రెవెన్యూ శాఖకు పెద్ద సవాలుగా మారింది.

20 ఏళ్లు పూర్తికాకున్నా..

రిజిస్ట్రేషన్లు జరిగిన 25,230 ఎకరాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా 7,547 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు చేశారు. ఇందులో 20 ఏళ్లు పూర్తికాని ఎసైన్డ్ భూములు 830 ఎకరాలు ఉన్నాయి. యాజమాన్య హక్కుల కల్పన జీవో 595ను నాటి ప్రభుత్వం 2023 డిసెంబరు 19న జారీ చేసింది. ఈ తేదీకి 20 ఏళ్లకు ముందు కేటాయించిన ఎసైన్డ్ భూములకే ఈ జీవో వర్తిస్తుంది. అయితే 2003 తరవాత లబ్ధిదారులకు ఇచ్చిన భూములను కూడా నిషిద్ధ జాబితా నుంచి తప్పించడం గమనార్హం. తమకు అనుకూలంగా ఆన్‌లైన్‌లో ఆప్షన్లను మార్చుకొని.. రెవెన్యూ సిబ్బంది పేట్రేగిపోయారు. అన్నమయ్య జిల్లాలో 265, చిత్తూరు-268, తిరుపతి-69, ప్రకాశం-50, నంద్యాలలో 72 ఎకరాలకు గడువు విషయం పట్టించుకోకుండానే రిజిస్ట్రేషన్ చేశారు. మరోవైపు జిల్లా కలెక్టర్ల ఆమోదం లేకుండానే మరో 800 ఎకరాల ఎసైన్డ్ భూములకు (శ్రీసత్యసాయి జిల్లాలో 511, అన్నమయ్య-173, చిత్తూరు-48 ఎకరాలకు) రిజిస్ట్రేషన్లు జరిగాయి.

మరో 150 ఎకరాలకు సంబంధించిన వివరాలు రికార్డుల్లో లేకున్నా...రిజిస్ట్రేషన్లు జరిగిపోవడం సంచలనాన్ని కలిగిస్తోంది. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో ఈ దారుణాలు ఎక్కువగా నమోదయ్యాయి. ఎసైన్డ్ భూములకు సంబంధించి ఆధారాలు స్పష్టంగా లేకున్నా.. .. శ్రీసత్యసాయి జిల్లాలో 780 ఎకరాలు, అన్నమయ్య-629, చిత్తూరు-443, నంద్యాల జిల్లాలో 297 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరిగినట్లు సమాచారం.

పోరంబోకు భూములకూ

కోర్టు వివాదాల్లో ఉన్న 57 ఎకరాలకు, ప్రభుత్వ పోరంబోకు 302 ఎకరాలకు కూడా రిజిస్ట్రేషన్లు జరిగాయి. అన్నమయ్య జిల్లాలో 144, తిరుపతిలో 112, నెల్లూరు జిల్లాలో 22 ఎకరాలను అన్యాక్రాంతం చేశారు. కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు లేకున్నా కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి.

20 నాటికి పరిశీలన పూర్తిచేయాలని ఆదేశాలు

నిషిద్ధ జాబితా నుంచి తొలగించిన భూముల వివరాల పరిశీలన ఈ నెల 20వ తేదీనాటికి పూర్తి చేయాలని కలెక్టర్లను రెవెన్యూ శాఖ ఆదేశించింది. అలాగే నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించిన భూముల వివరాలను కూడా మరోసారి పరిశీలించాలని కోరింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం బాధ్యులను నిర్ధారించి, శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించాలని రెవెన్యూ శాఖ భావిస్తోంది.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

రూ.21 వేల వేతనం ఇవ్వాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు రూ.21 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి కోరారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద కేబీ భవన్‌లో పారిశుద్ధ్య కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. తాడేపల్లి మండలంలోని 8 గ్రామాల్లో పనిచేసే కార్మికులకు వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. మార్చి నుంచి ఆగస్టు వరకు ఆరు నెలలు హెల్త్ అలవెన్స్ అందజేయాలని కోరారు. నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): అక్రమంగా తరలిస్తున్న 80 బస్తాల రేషన్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి రెండో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై అశోక్ తనిఖీలు చేస్తుండగా ఫిరంగిపురానికి చెందిన కుంభా నాగరాజు కోటప్పకొండ రోడ్డులో ఆటోలో రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని స్టేషన్ తరలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? మురుగు కాలువల్లో పూడిక తొలగించడం లేదు. దీంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది అనారోగ్యానికి గురవుతున్నాం.
- వెంకట్, సొపాడు

✔ త్వరలోనే పూడికతీతపై చర్యలు తీసుకుంటాం.
- కన్నెగంటి అనిత, సర్పంచి - న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ గ్రామంలోని సత్యసాయి మైదానం పక్కన, వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో, జెండా చెట్టు వద్ద చెత్త వ్యర్థాలు పేరుకుపోయాయి. ఈ సమస్యపై 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ఈనెల 6, 11వ తేదీల్లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన తాడికొండ పంచాయతీ కార్యదర్శి హరిబాబు పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగించి క్లోరినేషన్ చేయించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా పంచాయతీ కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

పరిష్కరిస్తామని మంత్రి హామీ

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ నిర్వహించిన ప్రజా దర్బార్‌లో శుక్రవారం మంగళగిరి నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను వివరించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి వచ్చిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ బాధితులకు భరోసా ఇచ్చారు.

☛ ఇంజినీరింగ్ చదివిన తనకు వివాహమై.. ఇద్దరు సంతనం ఉన్నారని, కుటుంబ పోషణ భారంగా మారినందున ఉద్యోగ అవకాశం కల్పించి ఉపాధిని చూపాలని మంగళగిరికి చెందిన రాణి మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేశారు.



మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

☛ కుటుంబ పోషణ కోసం మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాలలో హౌస్‌కీపింగ్ ఉద్యోగం ఇప్పించాలని నవులూరు గ్రామానికి చెందిన వెంకట రమణ కోరారు.

☛ అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరు చేయించాలని తాడేపల్లి సుందరయ్య నగర్‌కు చెందిన నాగేశ్వరమ్మ వినతి పత్రం అందజేశారు.

☛ అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించాలని ఉండవల్లికి చెందిన మంగ మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజల నుంచి స్వీకరించిన వినతులను పరిష్కరిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.

పల్లె పండగ

దుగ్గిరాల, న్యూస్‌టుడే : మండలంలో జరిగే పల్లెపండగ-పంచాయతీ వారోత్సవాల షెడ్యూలును ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటించారు. 14న పెదకొండూరు, గొడవర్రు, వీర్లపాలెం 15న శృంగారపురం, పెదపాలెం, చినపాలెం 16న పేరకలపూడి, మోరంపూడి, చుక్కపల్లివారిపాలెం, 17న రేవేంద్రపాడు, చిలువూరు, తుమ్మపూడి, 18న మంచికలపూడి, కంఠంరాజుకొండూరు, పెనుమూలి 19న ఈమని, చింతలపూడి, దుగ్గిరాలలో కార్యక్రమం ఉంటుందన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం మండలంలో జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం (ఎన్ఎల్ఎం) సభ్యులు పర్యటించారు. శిరంగిపాలెం, మేరికపూడి, రేపూడి గ్రామాలు సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో 2021-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన అభివృద్ధి పనులు పరిశీలించారు. వివిధ శాఖలకు చెందిన భవనాలు, రోడ్లు, ఇంటింటికీ కుళాయి, ఉపాధి పనులు తదితరాలను పరిశీలించి ఆరా తీశారు. వివిధ శాఖల అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు అశోక్ పాల్గొన్నారు.

పెదనందిపాడు ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఎస్సైగా ఏ. మధు పవన్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గుంటూరులోని పట్టాభిపురం పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామన్నారు.



మధుపవన్

విజయ దశమి శుభాకాంక్షలు

Advt Spl. Feature

శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి



త్రిపురాత్రయంలో శ్రీ బాలాత్రిపురసుందరీదేవి మొదటిది. బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. ఈమెను ధ్యానిస్తేనేదుర్గాదేవి సంతోషిస్తుంది. సకల భక్తి పూజలకీ ఉపాసనలకీమూలమైన శ్రీ బాలాదేవి ముగ్ధమనోహరమైన జగన్మోహనాతారాన్నిపవిత్రమైన ఈ శరన్నవరాత్రులతో దర్శించి ఆమె అనుగ్రహాన్నిపొందితే సంవత్సరం పొడవునా మనం అమ్మవారికి చేసే,చేయించుకునే పూజలన్నీ సత్ఫలితాన్ని సత్కర ఫలితాన్ని ఇస్తాయని నమ్మిక, శ్రీచక్రంలో మొదటి అమ్నాయంలో ఉండే మొదటి దేవత బాలాదేవి

శ్రీ గాయత్రీదేవి



సకలమంత్రాలకీ మూలమైన శక్తిగా వేదమాతగాప్రసిద్ధిగాంచిన శ్రీ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల,ధవళ, వర్ణాలతో ప్రకాశిస్తూ పంచముఖాలతో దర్శనమిచ్చేసంధ్యావందన అధిష్ఠాన దేవత, శ్రీ గాయత్రీదేవి మంత్రప్రభావం ఎంతో గొప్పది. "గాయంతాం రయతీత గాయత్రి"గాలంటూ గానం చేసేవారిని (తనరూపాన్ని)రక్షించేది అని.గాయత్రికి పేరు. అలాగే ఛాందోగ్యోపనిషత్తులో "వాగ్వైగాయత్రీ" అంటే మనంమాట్లాడే వాక్కే గాయత్రీ అనే అర్థం చెప్పబడింది.

శ్రీ అన్నపూర్ణాదేవి



అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వ జీవనాధారంఅటువంటి అన్నాన్ని ప్రసాదించేది శ్రీ అన్నపూర్ణాదేవి. నిత్యాన్నదానేశ్వరిగా నిటాలాక్షప్రాణేశ్వరిగా అన్నపూర్ణాదేవితసబిడ్డమైన మనకే గాక సకల జీవరాశులన్నింటికి ఆహారాన్నిప్రసాదిస్తుంది. ఆమెనే కాశీ అన్నపూర్ణ అని పిలుస్తారు. ఈజీవకోటి నశించిపోకుండా కాపాడుతుంది. ఇలా జీవకోటికి ఆహారాన్నందించే అన్నపూర్ణాదేవి నిజనివాసం వారణాసిక్షేత్రం.

"భిక్షాందేహి కృపావలంబన కరీ మాతా అన్నపూర్ణేశ్వరీ"

శ్రీ మహాలక్ష్మీ దేవి



శ్రీ కనకదుర్గమ్మ త్రిశక్తుల్లో ఒకటైన మహాలక్ష్మి స్వరూపిణి 1.సత్యలక్ష్మి, 2. భోగలక్ష్మి, 3.రాజ్యలక్ష్మి, 4. యోగలక్ష్మి, 5.విద్యాలక్ష్మి, 6.సౌభాగ్యలక్ష్మి, 7.అమృతలక్ష్మి 8.కామ్యలక్ష్మి అనేఎనిమిది విధాలుగా మహాలక్ష్మీదేవి కనిపిస్తుంది. అంతేకాదు, 1.ధనలక్ష్మి, 2. ధాన్యలక్ష్మి, 3. ధైర్యలక్ష్మి, 4.విజయలక్ష్మి, 5.ఆదిలక్ష్మి, 6. విద్యాలక్ష్మి, 7. గజలక్ష్మి, 8.సంతానలక్ష్మి, అనిమరొక ఎనిమిది రకాల అష్టలక్ష్ములు కూడా లోకంలో ప్రసిద్ధమయ్యాయి. దుర్గమ్మఆలయ కుడ్యాలలో అష్టలక్ష్మి విగ్రహాలను అందంగా ప్రతిష్ఠించారు.

శ్రీ సరస్వతీ దేవి (మూలానక్షత్రం)



చదువుల తల్లి సరస్వతీదేవి మానవులకు సకలవిద్యలనూప్రసాదించి వారిలో జ్ఞానదీపాన్ని వెలిగించే విద్యాశక్తి, సరస్వతిఅమ్మవారి జన్మనక్షత్రమైన మూల నక్షత్రం రోజున చేసేఅలంకారానికే ఎక్కువ ప్రాధాన్యత ఏర్పడింది. ఆ కారణంగాలక్షలాది మంది ప్రజలు అమ్మను దర్శించి ఆమె అనుగ్రహాన్నికొనుకగా తీసుకువెళ్లాలని ఆశతో వస్తారు. ప్రభుత్వం వారుమూలనక్షత్రం రోజున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

శ్రీ లలితా త్రిపురసుందరీదేవి




త్రిపురాత్రయంలో రెండవ శక్తి ఈ లలితాదేవి బ్రహ్మ, విష్ణు,మహేశ్వరుల కన్నా పూర్వం నుంచి ఉన్నది. కాబట్టిత్రిపురసుందరి అని పిలువబడుతోంది. ఈ లలితాత్రిపురసుందరి శ్రీ చక్ర అధిష్ఠానశక్తిగా, పంచదశాక్షరి మహామంత్రాధిప దేవతగా తనను కొలిచే భక్తులను ఉపాసకుల్నిఅనుగ్రహిస్తుంది. శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలోఆదిశంకరాచార్యచే ప్రతిష్ఠితమైన శ్రీ చక్ర మహాయంత్రం ఏదైతే వుందో, ఆశ్రీచక్రానికి అధిష్ఠాన దేవత కూడా ఈ లలితా త్రిపుర సుందరీదేవే.

శ్రీ దుర్గాదేవి (దుర్గాష్టమి)



అశ్వయుజ శుద్ధ అష్టమి నాడు అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గతుల్ని నాశనం చేసిదుర్గాదేవి "దుఃఖేన గుంతు శక్యతే ఇతి దుర్గా" అనిఅంటారు. అటువంటి శక్తి స్వరూపిణి దుర్గాదేవి అష్టమి తిథిరోజున రురుకుమారుడైన దుర్గముడు అనే రాక్షసుణ్ణిసంహరించింది. కాబట్టే లోకంలో దుర్గా అని కీర్తించబడింది.ఆ అష్టమి దుర్గాష్టమి అని ప్రసిద్ధి పొందింది. మహాకాళి,మహాసరస్వతి, మహాలక్ష్మిలకు దుర్గాదేవిని మూలపుటమ్మగా తొలుస్తారు.

శ్రీ మహిషాసురమర్దినీదేవి



మహిషాసురుడి వల్ల తీవ్రమైన కష్టాలు పడుతున్న ఇంద్రాది దేవతలంతా తమ తమ శరీరాల్లోంచి దివ్య తేజస్సుల్ని బైటికి ప్రసరించారు. ఆ తేజస్సులన్నీ కలిసిపోయి ఒక దివ్య తేజోమూర్తి పుట్టింది. ఆతేజోమూర్తికి వివిధ దేవతలంతా తమ తమ ఆయుధాల్ని సమర్పించారు. హిమవంతుడు తనవంతుగా ఒకసింహాన్ని ఆ తల్లికి వాహనంగా ఇచ్చాడు. అలా సింహవాహినిగా రూపొందిన ఆ శక్తి వికటాట్టహాసం చేసి, మహిషాసురుడి సేనాపతులైన రాక్షసులందరినీ సంహరించింది. ఆ తరువాత యుద్ధంలో దేవి అవలీలగా మహిషాసురుణ్ణి సంహరించి అదే స్వరూపంతో ఇంద్రకీలాద్రిమీద వెలిశారు.

శ్రీ రాజరజేశ్వరి దేవి



అశ్వయుజ శుద్ధ దశమి రోజున అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. మహాత్రిపుర సుందరి, శ్రీచక్రఅధిష్ఠాన దేవత ఈమె. శ్రీ లలితాదేవినే రాజరాజేశ్వరిగాకొలుస్తారు. పరమశాంత స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూఇక్షు ఖండాన్ని (చెరకుగడ)చేతిలో ధరించి ఒకచేత అభయముద్రను చూపిస్తూ దర్శనమిస్తుంది. అపరాజితాదేవి స్వరూపమైన రాజరాజేశ్వరీదేవిని దర్శించినవారికి అపజయమే ఉండదని నమ్మిక.

"చిద్రూపి పరదేవత భగవతి శ్రీ రాజరాజేశ్వరి"

పొంచి ఉన్న ప్రమాదం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు-పర్చూరు రహదారిలో గార్లపాడు అడ్డరోడ్డు సమీపంలో గుంతలు పడి ప్రమాదకరంగా తయారైంది. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలు పడిన విషయాన్ని కొందరు రైతులు శుక్రవారం రాత్రి ఎస్సై మధుపవన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి తమ సిబ్బందిని పంపి అక్కడ ప్రమాద సూచికలు ఏర్పాటు చేయించారు. ● రహదారిపై గుంతలు పడిన చోట వెంటనే మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపడతామని ఆర్ అండ్‌బీ ఏఈ సంజయ్ తెలిపారు.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలి

పెదనందిపాడు: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేందుకు సీఎం చంద్రబాబు ప్రధాని మోదీపై ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన పెదనందిపాడు వచ్చిన సందర్భంగా స్థానిక కొల్లా వెంకయ్య స్మారక గ్రంథాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అయినా గత ప్రభుత్వ ఆనవాళ్లు కనబడుతూనే ఉన్నాయన్నారు. ఎన్డీఏ కూటమిని ప్రజలు విశ్వాసంతో గెలిపించారని చెప్పారు. అధిక ధరలతో ప్రజల సతమతమతున్నారని ధరలు నియంత్రణ ఎక్కడని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ధార్మిక పరిషత్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగ ప్రతినిధిగా మాత్రమే ఆయన ఉండాలన్నారు. సూరిబాబు, వెంకట్ ఉన్నారు.

ప్రక్షాళన దిశగా ప్రజా పంపిణీ వ్యవస్థ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. దాన్ని పేదలకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన కసరత్తు చేస్తోంది. పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది. గత వైకాపా ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేసిందని పలు ఆరోపణలు ఉన్నాయి.

వరుసలో నిల్చోని అవస్థలు

ఇంటింటికి బియ్యం పంపిణీ అంటూ కమిషన్ల కోసం కక్కుర్తి పడి గత ప్రభుత్వం ఎండీయూ వాహనాలను కొనుగోలు చేసింది. కానీ అవి వీధికే పరిమితమయ్యాయి. ఎప్పుడు బియ్యం పంపిణీ చేస్తారో? తెలియని విధంగా ఆ వ్యవస్థను తయారు చేశారు. దీంతో ప్రజలు రోడ్ల మీద వరసలో నిల్చోని బియ్యం తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నాలుగు రోజులిచ్చి చేతులు దులుపుకొనే విధంగా వ్యవస్థ తయారైంది. దీంతో కార్డుదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. ఇందులో భాగంగా రేషన్ దుకాణాలు పెంచడం, కొత్త కార్డులు మంజూరు ప్రక్రియకు శ్రీకారం చుడుతోంది. కొన్ని దుకాణాల్లో ఎక్కువగా ఉన్న కార్డులను కుదించి ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా అడుగులు వేస్తోంది.

దూరం తగ్గించేందుకు..

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజా పంపిణీ దుకాణాల మధ్య దూరం తగ్గించాలని భావిస్తోంది. ఇందుకుగాను వాటి సంఖ్య పెంచుతోంది. ఆయా దుకాణాల్లో కార్డుల సంఖ్య 800 పైగా ఉంటే వాటిని తగ్గించి మరో దుకాణం ఏర్పాటు చేయనున్నారు. దీంతో కార్పొరేషన్ పరిధిలో 650, పట్టణాల్లో 550, గ్రామాల్లో 400 కార్డులు ఉండే విధంగా విభజన చేయాలని భావిస్తుంది. ఇప్పటికే కొన్ని దుకాణాల్లో 800పైగా కార్డులు ఉన్నాయి. కొంతమంది వద్ద తక్కువ ఉండటంతో కమీషన్‌లో వ్యత్యాసం కన్పిస్తుంది. దీంతో డీలర్లకు సమాన పద్ధతిలో కమీషన్ ఇవ్వాలనే భావనతో ఒక్కొక్క దానికి కనీసం 500 కార్డులకు తగ్గకుండా దుకాణాలను ఏర్పాటు చేయడం, వాటి మధ్య దూరం తగ్గించే విధంగా కసరత్తు చేస్తోంది.



ఎండీయూ వాహనం వద్ద బియ్యం పంపిణీ(పాత చిత్రం)

ఎండీయూ వాహనాలను పరిశీలిస్తే...

మంగళగిరి	–	34
తాడేపల్లి	–	17
దుగ్గిరాల	–	13

ఆచరణలో అమలుకు కసరత్తు

ఊరు	ప్రస్తుత దుకాణాలు	కార్డుల సంఖ్య	పెరుగుతున్నవి దుకాణాలు
మంగళగిరి	68	49,035	22
తాడేపల్లి	34	32,302	25
దుగ్గిరాల	34	20,607	05
మొత్తం	136	1,01,944	52

కొత్త కార్డుల మంజూరు..

వైకాపా విధానాల వల్ల అనేక మంది లబ్ధిదారులు రేషన్ కార్డులు పొందలేక పోయారు. దీనివల్ల ఎంతో మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు సంకల్పించింది. ప్రస్తుతం కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించనుంది.

త్వరలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతాం

మంత్రి లోకేశ్

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరిలో మూడు నెలల్లో భూగర్భ డ్రైనేజీ పనులు చేపడతామని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ తెలిపారు. తాడేపల్లి మండలం కొలనుకొండలో సింహా కియా కార్ల షోరూమ్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలో చేపడతామన్నారు. ఎయిమ్స్‌కు నీటిసరఫరా అందిస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్నవారికి పట్టాలిస్తామన్నారు. గుంటూరులో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం త్వరలో చేపడతామని చెప్పారు. పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు కేటాయిస్తామన్నారు. ఇస్లాం పార్టీలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామన్నారు. సనాతన ధర్మ బోర్డు విషయంలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.



సింహా కియో కార్ల షోరూమ్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్

తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని ధ్వంసం చేసి, ప్రజల్ని హింసించిన జగనాసురుడు దుష్టపాలనను జనమే అంతమొందించారని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ అన్నారు. తెలుగు ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు నియోజకవర్గ తెదేపా కార్యాలయం నుంచి శుక్రవారం రాత్రి ప్రకటన విడుదలైంది. వైకాపా చెడుపై కూటమి మంచి విజయం సాధించింది. వరద రూపంలో వచ్చిన విపత్తుపై విజయం సాధించాం. రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న మంచి ప్రభుత్వానికి ప్రజల మద్దతు, దుర్గమ్మ ఆశీస్సులు లభించాయని కోరుకుంటున్నట్లు తెలిపారు.

రాయితీపై వంటనూనెల విక్రయం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఆదేశాలతో రాయితీపై వంట నూనెలను విక్రయిస్తున్నట్లు పౌరసరఫరాల డీటీ పద్మజ చెప్పారు. ప్రత్తిపాడులో బస్టాండు ఎదురుగా ఉన్న ప్రైవేటు చిల్లర దుకాణంలో విక్రయ కేంద్రాన్ని తెదేపా మండల అధ్యక్షుడు శివరామ ప్రసాద్, జనసేన నాయకులు కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పామోలిన్ ప్యాకెట్‌ను రూ.110 లకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124లకు విక్రయిస్తున్నట్లు డీటీ చెప్పారు. కార్డు దారునికి 3 పామోలిన్, ఒక సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లు విక్రయించనున్నట్లు పద్మజ వెల్లడించారు. వీఆర్వోలు ప్రసన్న, రఫీ, తెదేపా, జనసేన నాయకులు కాసు పెంటారెడ్డి, డబ్బూరి వెంకటేశ్వరరావు, మిరియాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరకు వంట నూనెల విక్రయం

పెదనందిపాడు : పెదనందిపాడులో పౌరసరఫరాల విభాగపు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బొడ్డురాయి కూడలి సమీపంలోని ఓ కిరాణా దుకాణంలో వంట నూనెను తక్కువ ధరకు విక్రయించే కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ, తెదేపా నాయకుడు నర్రా బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డీటీ యహోషువా, నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పాములపాటి తిరుపతిరావు (66) మృతి చెందారు. కొన్నేళ్లుగా అనారోగ్యంతో ఉంటు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. శుక్రవారం మేడికొండూరులో అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు.

మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాలను వేలం ద్వారా దక్కించుకునేందుకు టెండరు ప్రక్రియ దరఖాస్తు గడువు శుక్రవారం సాయంత్రం 7గంటలతో ముగిసింది. ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 13 మద్యం దుకాణాలను టెండర్ ప్రక్రియలో దక్కించుకునేందుకు దరఖాస్తుదారులు తీవ్రంగా పోటీ పడ్డారు. ప్రత్తిపాడు మండలంలో 4, వట్టిచెరుకూరు మండలంలో 3, పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలంలో 6 మద్యం దుకాణాలకు ప్రభుత్వం టెండర్లు కోరగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించింది. మొత్తం 350 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ ఎ.అశోక్ కుమార్ చెప్పారు.

నిత్యావసర సరకుల పంపిణీ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో మంత్రి లోకేశ్ స్ఫూర్తితో తెదేపా మండల నాయకులు కట్టగుర్తి మధుసూదనరావు దసరా సందర్భంగా 20 మందికి 12 రకాల నిత్యావసర సరకులను శుక్రవారం అందజేశారు. సొంత ఖర్చులతో వీటిని ఆయన పంపిణీ చేశారు. నాయకులు ఈపూరి బాబు, అబ్రహం, నాగూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లి : శివాలయంలో..



మంగళగిరిలో..



ప్రత్తిపాడు: బోయపాలెంలో..



ప్రత్తిపాడు: శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో..



తాడికొండ: బడేపురంలో

శక్తి స్వరూపిణి.. మహిషాసురమర్దిని

దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. అమ్మవారిని మహిషాసుర మర్దనిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భజన బృందాల వారు లలిత సహస్ర నామ పారాయణాలు, భజనలు చేశారు. -న్యూస్‌టుడే బృందం



పెదనందిపాడు: సోమేశ్వర స్వామి ఆలయంలో..



పెదనందిపాడు: వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో..



పెదనందిపాడు: బతుకమ్మ ఆడుతున్న మహిళా భక్తులు



కొండపాటూరులో..



తుళ్లూరు: పెదపరిమిలో..



తాడికొండ: పాత సినిమాహాల్ వద్ద



వట్టిచెరుకూరులో..



తుళ్లూరు: వెంకటపాలెంలో..



దుగ్గిరాల శివాలయంలో..


దొంగల హల్‌చల్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు, నాగులపాడుల్లో గురువారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. పెదనందిపాడులో పెద ఖాలీషా పాత ఇనుము దుకాణంలో ఆరు క్వింటాళ్ల ఇనుము, సుబాని టీ కొట్టులో రూ. 7,500 చోరీ చేశారు. నాగులపాడులో రామారావు ఇంటి వద్ద రెండు మోటార్లను అపహరించారు. బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

తుళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని వడ్డమానులోని అనంతవరపాలెంలో శుక్రవారం సాయంత్రం అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు స్టేషన్‌లో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





అధ్వాన రోడ్డుతో అవస్థలు

మండలంలోని మునగపాడు రోడ్డు అధ్వానంగా ఉంది. ప్రధాన రహదారి నుంచి మునగపాడు వరకు 5 కి.మీ. రోడ్డును గత వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. దారి పొడవునా గుంతలు పడి గోతులుగా తయారయ్యాయి. వర్షం కురిసినప్పుడు నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ప్రయోజనం కలగలేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఫిరంగిపురం గ్రామీణం



ప్రకృతి పచ్చదనం.. ఆహ్లాదం

ప్రకృతి పచ్చదనంతో రేవేంద్రపాడు జిల్లా పరిషత్తు హైస్కూలు నయనానందకరంగా ఉంది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమష్టి కృషితో ఉన్నత పాఠశాల ఆవరణ అంతా శోభాయమానంగా కన్పిస్తోంది. 800 మంది విద్యార్థులు ప్రతి రోజూ ఏదో ఒక సెక్షన్ విద్యార్థులు పచ్చదనం కోసం శ్రమిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ పాఠశాల అందంగా ఉండాలని భావించడం వల్లే చక్కని రూపు సంతరించుకుందని విద్యార్థులు తెలిపారు. - **న్యూస్‌టుడే, రేవేంద్రపాడు(దుగ్గిరాల)**





రేవేంద్రపాడు హైస్కూలులో పచ్చగా పెరిగిన మొక్కలు

ప్రకృతి వ్యవసాయానికి ఉపాధి హామీ వర్తింపచేయాలి



సేంద్రియపద్ధతిలో పండించిన బియ్యాన్ని చూపిస్తున్న పెదపాలెం సర్పంచి కృష్ణప్రసాద్

రేవేంద్రపాడు(దుగ్గిరాల), మంగళగిరి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం చేయడానికి రైతులకు కూలీ ఖర్చు ఎక్కువ అవుతోందని, దీనికి ఉపాధి హామీ పథకం వర్తింపజేస్తే అధిక శాతం రైతులు ఇదే కోవలోకి వస్తారని పెదపాలెం సర్పంచి పాటిబండ్ల కృష్ణప్రసాద్, రేవేంద్రపాడు మాజీ సర్పంచి వాసిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తాము ఎనిమిదేళ్లుగా 40 ఎకరాలు సేంద్రియ వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం నీతిఆయోగ్ వ్యవసాయ విభాగ సభ్యులు డాక్టర్ రమేష్‌చంద్, వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికారులు రేవేంద్రపాడు వచ్చారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రేవేంద్రపాడులో తొలుత శృంగారపాటి సాయికుమార్ వరి చేను, మంగళగిరికి చెందిన కళ్లం శ్రీనివాసరెడ్డి పండించిన పసుపు, అరటి తోటలను పరిశీలించి వాటిని ఏవిధంగా సాగుచేశారో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఎరువులు, పురుగుమందులు వాడకుండా పూర్తిగా ప్రకృతి నుంచి వచ్చిన కషాయాలను వినియోగించి పంటలు పండించిన తీరును రైతులు వివరించారు. ఇంకా ఎక్కువ మంది ఎందుకు ప్రకృతి విధానంపైపు రావట్లేదనేదానిపై ప్రధానంగా అధికారులు అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ పద్ధతిలో కషాయాలు, ఇతర పదార్థాలు తెచ్చుకోవడం సులభంగా లేదని రైతులు చెప్పారు. దీనిపై ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడానికే ఇక్కడకు వచ్చామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌కుమార్ చౌదరి, అదనపు డైరక్టర్ జనరల్ డాక్టర్ రాజబీర్‌సింగ్, ఐఎఫ్ఎస్ డైరక్టర్ డాక్టర్ సునీల్‌కుమార్, వ్యవసాయ శాఖ కమీషనర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌సింగ్, నీతి ఆయోగ్ సలహాదారు నీలంపటేల్, సంయుక్త కలెక్టర్ భార్గవతేజ, రేవేంద్రపాడు సర్పంచి మరియమ్మ ఉన్నారు.



గుంటూరు జిల్లా కేంద్రసహకార బ్యాంకు లిమిటెడ్ తెనాలి - ప్రత్తిపాడు బ్రాంచి

ఆర్.టి.సి.బస్టాండ్ ఎదురు, మెయిన్‌రోడ్, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522019,
మొబైల్ నెం.97039 18482, ఈ-మెయిల్: gunturdccb.prpt@gmail.com

GDCC BANK

గోదాములోని సరుకు నిల్వల బహిరంగ వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొనబడిన వ్యక్తులు మా బ్యాంకు ద్వారా దిగువ కనబరచిన గోదాములో ఉన్నసదరు నిల్వల తాకట్టుపై తీసుకున్న ఋణములకు గడువు కాలం దాటి నోటిసు పంపినను బాకీ చెల్లించియుండలేదు. ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ క్రింది ఖాతాదారులు దిగువ పేర్కొన్న గోదాములో ఉన్న ఈ క్రింది సరుకులను ది.21.10.2024వ తేది నుండి స్టాకు అమ్మకం అయ్యేంత వరకు ప్రతి రోజు ఉదయం గం.11-00లకు సదరు క్రింది కనబరచిన గోదాము వద్ద ఉన్న సరుకు నిల్వలను బహిరంగ వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలకు జమకట్టబడును. నియమనిబంధనలు 1)పాటదారుడు గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, తెనాలి, ప్రత్తిపాడు శాఖ నందు ది.21-10-2024వ తేదీన ఉదయం గం.9-00ల నుండి గం.11-00ల వరకు ధరావత్తు సగదు రూపేణా రూ.5,000-00లు చెల్లించి, రశీదు పొందవలెను. అట్టిపాటదారుడు మాత్రమే వేలము సందు అనుమతించబడును. ధరావత్తు మొత్తమును వేలం ముగిసిన తదుపరి తిరిగి చెల్లించబడును. 2) వేలములో సఫలీకృత కొనుగోలుదారుడు వెంటనే బిడ్ మొత్తంలో 50% (ధరావత్తుతో సహా చెల్లించవలెను. మిగిలిన మొత్తము రెండు రోజులలో పూర్తిగా చెల్లించవలెను. లేనియెడల ఈ మొత్తము తిరిగి ఇవ్వబడదు. 3) దిగువ కనబరచిన తేదిలో అమ్మకం/ వేలము కాని యెడల ఈ వేలం ప్రక్రియ సరుకు పూర్తిగా అమ్మకము జరుగు వరకు కొనసాగించబడును. 4) అమ్మకము చేయగా, ఇంకనూ బకాయి మొత్తము పూర్తికాని యెడల చట్టపరమైన చర్యల ద్వారా రైతులు/హామీదారుల నుండి మిగిలిన సొమ్మును ఖాతాదారు యొక్క వ్యక్తిగత ఆస్తుల జప్తు ద్వారా వసూలు చేయబడును. 5) ఎట్టి కారణము చూపకనే వేలం ఆపుటకుగాని, తిరస్కరించుటకు గాని వేలం నిలిపివేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 6) ఇది వరకు నోటీసులు అందని వారికి మరియు ఋణ వారసుదారులకు ఈ పేపరు ప్రకటన ఆఖరు నోటీసుగా తెలియజేయడమైనది. 7) వేలం ధరను వేలం వేయు తేదిన ఉన్న మార్కెట్ ధరను బట్టి నిర్ణయించబడును. 8) సరకు రవాణా చార్జీలను మరియు జియస్‌టి తదితర ఖర్చులను సఫలీకృత పాటదారుడు మాత్రమే భరించవలెను. 9) వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే - ఎలా ఉన్నది అలానే" పద్ధతిలో జరుగును. 10) వేలంలో అత్యధిక ధరతో పాట పాడిన వారికి మాత్రమే సరుకు నిల్వలు అందజేయబడును. మరియు సేల్ సర్టిఫికేట్‌తో పాటు స్టాకు రీలీజ్ ఆర్డర్ అందజేయబడుతుంది. 11) ఈ ప్రకటన తదిరత ఖర్చులు ఈ క్రింది ఖాతాదారులే భరించవలెను. 12) వేలం యొక్క వివరములతో కూడిన పద్ధతి మరియు నియమ నిబంధనలకు, ఆసక్తిగల బిడ్డర్లు బ్రాంచ్ నందు సంప్రదించగలరు.

మెస్సర్స్ సృజనా కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, తిక్కిరెడ్డిపాలెం, (పోస్టు), ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. వేలం తేది. 21-10-2024

క్రమ సంఖ్య	ఖాతానెంబరు	పేర్లు మరియు చిరునామా	సరుకు వివరములు	బస్తాలు	పరిమాణం క్వింటాల్
1	307000625811 307000754187	నాగరాజు మస్తాన్‌రాజు, తండ్రి: వెంకంరాజు, డోర్ నెం. 3-26, గోరిజవోలుగుంట పాలెం, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా. 522 015	ఎండుమిర్చి	218	87-20
2	30700675136 307000726079	రాగూరి వెంకటరెడ్డి, తండ్రి: వీరారెడ్డి, సొలస గ్రామము, యడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, 522 234	ఎండుమిర్చి	207	82-80
3	307000755283	కారసాల ఇస్రాయేలు, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం. 2-38, యామర్రు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా. 522 017	ఎండుమిర్చి	88	35-20
4	307000718514	కాసు సాంబిరెడ్డి, తండ్రి: కోటిరెడ్డి, డోర్ నెం. 5-454, పాతమల్లాయపాలెం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. 522 019	ఎండుమిర్చి	65	26-0
5	307000621703 307000709767	మున్నంగి సాంబిరెడ్డి, తండ్రి: సుబ్బారెడ్డి, డోర్ నెం. 4-20, కొత్తమల్లాయపాలెం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. 522 019	ఎండుమిర్చి	241	96-4
6	307000723249	అన్నలదాసు ఏసురత్నం, తండ్రి: యాకోబు, డోర్ నెం. 4-85, చినకోండ్రుపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. 522 019	ఎండుమిర్చి	37	14-8
7	307000709712 307000787044	యెనుముల శ్రీనివాసరెడ్డి, తండ్రి: చిన్నసుబ్బారెడ్డి, డోర్ నెం. 7-3, ప్రత్తిపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా.	ఎండుమిర్చి	233	93-2
8	307000721661	గొంటు శ్రీనివాసరెడ్డి, తండ్రి: వెంకటేశ్వరరెడ్డి, డోర్ నెం. 4-29, అన్నవరం గ్రామం, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా. 522 235	ఎండుమిర్చి	110	44-0
9	307000621601 307000710615	వనుకూరి నాగిరెడ్డి, తండ్రి: పుల్లారెడ్డి డోర్ నెం. 9-30 కొత్తమల్లాయపాలెం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. 522019	ఎండుమిర్చి	234	93-6
10	307000787747	మోటుపల్లి మల్లిఖార్జునరావు, తండ్రి: కృష్ణయ్య, డోర్ నెం. 2-64, ప్రత్తిపాడు గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా.	ఎండుమిర్చి	105	42-0
11	307000727200	వట్టిచర్ల సాంబిరెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి, డోర్.నెం.1-79 గోరిజవోలుగుంటపాలెం, పెదనందిపాడు (మం), గుంటూరు జిల్లా - 522015	ఎండుమిర్చి	31	12-4
12	307000718693	చింతలపూడి శంకర్‌రెడ్డి, తండ్రి: వెంకటేశ్వరరెడ్డి, డోర్ నెం: 7-60 పొన్నెకల్లు, తాడికొండ (మం), గుంటూరు జిల్లా. 522018.	ఎండుమిర్చి	55	22-0

తేది: 10-10-2024,
ప్రదేశం, ప్రత్తిపాడు

సం/- అధీకృత అధికారి,
గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, తెనాలి, ప్రత్తిపాడు బ్రాంచి

గుంటూరు పశ్చిమ

ప్రతి ఒక్కరూ గోవుల్ని పూజించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల్లో గోమాతను పూజించాలని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షుడు కె.వి.బ్రహ్మం అన్నారు. అవోపా ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరువారితోటలోని గోశాలలో గోసేవ చేశారు. ఈ సందర్భంగా కె.వి.బ్రహ్మం మాట్లాడారు. అనంతరం మహిళలకు గోవులపై పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు పసుపు, కుంకుమలతో గోవులకు పూజలు చేశారు. రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీను, గోపాల్‌రావు, చామర్తి రమేష్ పాల్గొన్నారు.



గోపూజ చేస్తున్న మహిళలు

భవిష్యత్తు వైపు అమ్మాయిల చూపు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రైల్వే స్టేషన్‌లో రైల్వే ఛైల్డ్ హెల్ప్ లైన్(1098) ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన జరిగింది. ఐక్యరాజ్య సమితి బాలికల దినోత్సవానికి ఈ ఏడాది ఎంచుకున్న అంశం భవిష్యత్తు వైపు అమ్మాయిల చూపు అని హెల్ప్‌లైన్ సభ్యుడు లక్ష్మణ్‌నందన్ తెలిపారు. కార్యక్రమంలో సావిత్రి, జెల్సియా, ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ నాగేశ్వరరావు, జీఆర్‌పీ ఏఎస్ఐ సునీత, స్టేషన్ మేనేజరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

రోడ్లపైనే బస్సులు.. రాకపోకలకు కష్టాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ ప్రాంతంలో నిత్యం రాత్రి 7 గంటల సమయంలో టూరిస్టు బస్సుల్ని రోడ్లపై నిలిపి ప్రయాణికుల్ని ఎక్కించుకొంటున్నారు. దీంతో ఇటుగా వచ్చే ఆర్టీసీ బస్సులు, సిటీ బస్సులు, ద్విచక్ర వాహనాలు బారులు తీరి నిలబడడంతో ఈ ప్రాంతమంతా హారన్ మోతలతో దద్దరిల్లుతోంది. రోడ్లపై టూరిస్టు బస్సుల్ని నిలుపుదల చేయకుండా ట్రాఫిక్ పోలీసులుగాని, రవాణాశాఖ అధికారులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గతేడాది ఇక్కడ పనిచేసిన ట్రాఫిక్ సీఐ ఐలాండ్ పరిసర ప్రాంతాల్లో టూరిస్టు బస్సులు నిలుపుదల చేస్తే రూ.1,000 జరిమానా విధిస్తామని ఆదేశాలు జారీ చేశారు. సీఐ బదిలీ అయినప్పటి నుంచి ఆ నిబంధనలు అమలుకు నోచుకోవటం లేదు. ప్రస్తుతం దసరా పండుగ కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులతో టూరిస్టు బస్సులు రద్దీగా ఉంటున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్‌లో రోడ్డుపై నిలిపిన బస్సులు

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. సెట్ కాన్ఫరెన్స్‌లో ఆయన అధికారులతో మాట్లాడారు. పూడికలు తీసిన డ్రెయిన్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఎరుపురంగు జెండాలు ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో, రహదార్లపై నీరు నిలిచిపోకుండా వెంటనే బెయిల్ అవుట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు సచివాలయాల కార్యదర్శులు, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో ఉంటూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సెట్ కాన్ఫరెన్స్‌లో సీఎంవోహెచ్, ఎంహెచ్‌వోలు, ఈఈలు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో కమిషనర్ పర్యటన

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్టడీ టూర్‌లో భాగంగా కమిషనర్ పి.శ్రీనివాసులు శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థలో పర్యటించారు. పర్యటన వివరాలను ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దుర్గం చెరువు వద్ద సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఎస్టీపీ నిర్వహణ, ఖర్చు గురించి తెలుసుకున్నారు. అనంతరం డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కార్యాలయానికి వెళ్లగా అక్కడి సిబ్బంది తమ పని తీరు వివరించారు. గార్బేజీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ప్రతి రోజూ ఎంత చెత్త వస్తుంది తెలుసుకుని తరలింపు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ ప్రాజెక్టుని పరిశీలించి మురుగునీరు శుద్ధి చేసే ప్రక్రియ పరిశీలించారు. శుద్ధి జలం కుళాయిలకు సరఫరాలో పాటిస్తున్న జాగ్రత్తలు తెలుసుకున్నారు.



ట్రీట్‌మెంట్ ప్లాంటు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు










అంతర్జాతీయ ప్రమాణాలతో పాదరక్షలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన పాదరక్షలు ప్రజలకు అందించడం అభినందనీయమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. లక్ష్మీపురం ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన కోరా షూష్ షోరూమ్‌ను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ చెన్నైలో కోరా షూష్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కాలుష్య రహితంగా బూట్లు, చెప్పులు తయారు చేస్తున్నారన్నారు. కోరా షూష్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ కె.వి.చలపతి మాట్లాడుతూ మా సంస్థ లీడ్ సర్టిఫైడ్ సిల్వర్ గ్రీన్ ఫ్యాక్టరీ ఐఎస్ఓ 9000, ఎస్ఎ800 ధ్రువపత్రాలు కలిగి ఉందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కోరా రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే విజయవాడ, కడప, వైజాగ్, తిరుపతిలో షోరూమ్‌లు ప్రారంభించామని, గుంటూరులో అయిదో షోరూమ్ ప్రారంభించామని వివరించారు. కార్యక్రమంలో అజంతా షూ సంస్థ పార్టనర్ కోరా విజయ, సోనో విజన్ షోరూమ్ ఎండీ భాస్కర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి కోరా షూష్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి





వైభవంగా సాయినాథ రథోత్సవం

విద్యానగర్ మూడో లైనులోని సాయినాథ సన్నిధానంలో శుక్రవారం రాత్రి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. కార్యక్రమాలను ఆలయ గౌరవాధ్యక్షుడు యడ్లపాటి అశోక్‌కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి గోపాలకృష్ణయ్య తదితరులు పర్యవేక్షించారు. శనివారం శిర్డీ సాయి సమాధి ఉత్సవాలు జరగనున్నాయి.

-న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం





త్యాగాలకు వెనుకాడని పవన్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య విలువల కోసం డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతటి త్యాగాలకైనా వెనకాడరని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకుడు నిమ్మకాయల నాయుడు రచించిన 'ప్రజల కోసం పవనుడు' పుస్తకాన్ని ఆమె క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించే పవన్ కల్యాణ్ తన సంపాదనలో అధిక భాగం దానాలకే ఖర్చు చేస్తారన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, రాధాకృష్ణ, సంజీవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు స్వయం ప్రతిపత్తి హర్షణీయం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై ఏపీ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నారాయణం, వేణుగోపాల్, జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి హర్షం ప్రకటించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.










గుంటూరు పశ్చిమ

దసరా మామూళ్లకు ఒత్తిడి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా పలు విభాగాల ఉద్యోగులు, కార్మికులు మామూళ్ల వసూళ్లలో బిజీగా ఉన్నారు. పారిశుద్ధ్యం, ఒంటగ్యాస్, కరెంట్ తదితర విభాగాల్లోని కార్మికులు కొద్ది రోజులుగా ఇంటింటికీ వెళ్లి దసరా మామూళ్లు ఇవ్వాలని కోరుతున్నారు. కొంత మంది ప్రజలు తమ సంతోషంతో ఇచ్చినకాడికి తీసుకుంటుంటే మరికొంత మంది ఇంతే ఇస్తారా అంటూ గొడవపెట్టుకోవడం, డబ్బులు విసిరికొట్టి వెళ్లడం, ఇళ్ల ముందు నిల్చొని గట్టిగా కేకేలు వేయడంతో ఆయా నివాసాల్లోని వాళ్లు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క కూరగాయలు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరగడంతో ఇబ్బందిగా మారిన నేపథ్యంలో దసరా మామూళ్లు పెద్దమొత్తంలో ఇవ్వాల్సిందేనని ఒత్తిడి చేయడం, ఇవ్వకపోతే బెదిరింపు ధోరణితో వ్యవహరించడంపై పెదవి విరుస్తున్నారు.


విద్యానగర్ సాయినాథ సన్నిధానంలో మహిషాసుర మర్దిని అలంకారం


మారుతీనగర్ మారుతీ దేవాలయంలో..


శారదా పరమేశ్వరి దేవాలయంలో సింహవాహిని అలంకారం


బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో..


అరండల్‌పేట అష్టలక్ష్మి ఆలయంలో..


చుట్టగుంట పోలేరమ్మ గుడిలో..


ఏటీ అగ్రహారంలో..



శ్రీసత్యసాయి శాంతివన మందిరంలో..


మల్లారెడ్డినగర్‌లో..


గాయత్రి దత్తసాయి ఆలయంలో..

వరాల వర్షిణి.. మహిషాసుర మర్దిని

గుంటూరు సాంస్కృతికం, ఏటీ అగ్రహారం, పట్టాభిపురం, న్యూస్‌టుడే: శరన్నవరాత్రుల ఉత్సవాల్లో మహర్నవమి సందర్భంగా శుక్రవారం నగరంలోని పలు దేవాలయాల్లో మహిషాసుర మర్దినిగా అమ్మవారిని అలంకరించి పూజలు జరిపారు. శుక్రవారం కలిసి రావడంతో అమ్మవారికి కుంకుమార్చనలు, లలితాసహస్రనామ పారాయణలు, శ్రీసూక్త పారాయణలు, శ్రీచక్రార్చనలు నిర్వహించగా.. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవరాత్రుల్లో చివరి రోజు కావడంతో ఉత్సవ సంబంధ హోమాలు ప్రత్యేకించి చండీ హోమ పూర్ణాహుతులు, సువాసినీ పూజలు నిర్వహించారు.


ఎస్వీఎన్‌కాలనీ ఆలయంలో..


వికాస్‌నగర్ సాయి మందిరంలో..


కొరిటెపాడు కోదండరామాలయంలో..


రవీంద్రనగర్‌లో


కనక మహాలక్ష్మి ఆలయంలో చండీహోమం


చైతన్యపురి సాయిబాబా దేవాలయంలో కుంకుమ పూజలు


మహిళల లలిత సహస్రనామ పారాయణ


పట్టాభిపురం కోదండ రామాలయంలో..

వైభవంగా మహర్నవమి ఉత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీభార్గవ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వైభవంగా మహర్నవమి ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో భాగంగా విశ్వశాంతి కాంక్షిస్తూ చండీహోమం 9 మంది వేదపండితుల నిర్వహణలో జరిగింది. గణపతి, మహాశక్తి లింగం, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఏపీ సీఎస్ అధికారి ఈశ్వర్ దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.


చండీ హోమం నిర్వహిస్తూ..

ప్రజలకు దుర్గాదేవి చల్లని దీవెనలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: విజయదశమి రోజు ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ దుర్గాదేవి చల్లని దీవెనలు, ఆశీర్వాదాలు ఉండాలని జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు చెప్తూ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.


తటాకాన్ని తలపిస్తున్న బృందావన్ గార్డెన్స్ ప్రధాన రహదారి


రహదారిపై ఇలా ఏరులై పారుతున్న మురుగునీరు


నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయం వద్ద ఇలా..

చిన్నపాటి వర్షానికే అధ్వానంగా..


వైపై షాపింగ్‌మాల్ వద్ద ఇలా..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రధాన రహదారులు చిన్నపాటి వర్షానికే అధ్వానంగా తయారవుతున్నాయి. గత అయిదేళ్లుగా డ్రెయిన్లు ఎటువంటి అభివృద్ధి నోచుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించింది. శుక్రవారం కురిసిన ఓ మోస్తరు వర్షానికే బృందావన్ గార్డెన్స్ ప్రధాన రహదారి తటాకంగా మారింది. ఈ రహదారి విస్తరణ, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. మార్కింగ్ ఇచ్చారు తప్ప అక్కడ నుంచి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ముఖ్యంగా గార్డెన్స్ సెంటర్, అయ్యప్పస్వామి దేవాలయం జంక్షన్, నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయం, వైపై మాల్ వద్ద రహదారులపై గుంతల్లో నీరు నిలిచింది. ఎవరికి వారు డ్రెయిన్లు ఆక్రమించి ర్యాంపులు ఏర్పాటు చేయడంతో వర్షపునీరు కాల్వలోకి వెళ్లడం లేదు. మురుగునీరు ముందుకు పోక పోవడంతో పొంగి పొర్లి రహదారిని ముంచెత్తింది. ఫలితంగా వాహనచోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. అధికార యంత్రాంగానికి మాత్రం ఇవేమీ పట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

అంతర్జాతీయ షూటర్‌కు ఘన స్వాగతం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల పెరూ దేశంలో నిర్వహించిన వరల్డ్ జూనియర్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో అయిదు పసిడి, రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకొని నగరానికి వచ్చిన నేలవల్లి ముఖేష్‌కు శుక్రవారం రైల్వేస్టేషన్‌లో ఘన స్వాగతం లభించింది. దేశ చరిత్రలోనే ఒకే ఈవెంట్‌లో అత్యధిక పతకాలు సాధించిన ఏకైక షూటర్‌గా ముఖేష్ చరిత్ర సృష్టించాడని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్, చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వరరావు పేర్కొన్నారు. ముఖేష్ తల్లిదండ్రులు మాధవి, శ్రీనివాసరావు, బంధుమిత్రులు, అకాడమీ షూటర్లు విజయవాడ రైల్వేస్టేషన్‌లో ముఖేష్‌కుస్వాగతం పలికారు.

ట్రాఫిక్ చిక్కులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో శుక్రవారం అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. దేవీశరన్నవరాత్రులతో పాటు శుక్రవారం కలిసిరావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఎక్కడికక్కడే వర్షం పడడంతో ట్రాఫిక్ సమస్య అధికమైంది. కొత్తపేట, విజయటాకీస్, ఒల్డ్ క్లబ్‌రోడ్డు, రైతుబజార్, బస్టాండ్, లాలాపేట, జిన్నాటవర్, కూరగాయల మార్కెట్, నాజ్‌కూడలి, డొంకరోడ్డు, మంగళదాస్‌నగర్, మణిపురం బ్రిడ్జి, సీతారామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో వాహనాలు బారులు తీరాయి. పండగ రద్దీ దృష్ట్యా పోలీసు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


మణిపురం బ్రిడ్జి మార్గంలో వాహనాల బారులు


మంగళదాస్‌నగర్‌కు వెళ్లే రహదారిపై నిలిచిన వాహనాలు

నేడు బాబా ఆలయంలో వేడుకలు

నెహ్రూనగర్: కొత్తపేట గణేశ్వరరావు వీధిలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో శనివారం సాయిబాబా మహాసమాధి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు లక్ష్మీనరసింహారావు శుక్రవారం తెలిపారు.

గుంటూరు తూర్పు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కొంటికి రూ.ల్లో) టమాట 50, వంగ 23, బెండ 24, పచ్చిమిర్చి 19, కాకర 25, క్యారెట్ 40, క్యాలిఫ్లవర్ 38, క్యాబేజీ 24, బీర 28, దొండ 30, బంగాళదుంప 39, ఉల్లిపాయలు 32, గోరుచిక్కుళ్లు 28, దోస 25, పొట్ల 32, మునగ 8, పెద్ద చిక్కుళ్లు 64, చామదుంప 40, మునగ రూ.8, గోంగూర 10, తోటకూర 10, కొత్తిమీర 25, బీట్‌రూట్ 28, కీర 34, క్యాప్సికం 64, అల్లం 60, ఫ్రెంచి బీన్స్ 94, సొర 16, అరటి 7

– న్యూస్‌టుడే, పట్నంబజారు



మణిపురం బ్రిడ్జి మార్గంలో బారులు తీరిన వాహనాలు



మంగళదాస్‌నగర్‌కు వెళ్లే రహదారిపై ఇలా..

ట్రాఫిక్‌జామ్‌తో చిక్కులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో శుక్రవారం అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. దేవీశరన్నవరాత్రులతో పాటు శుక్రవారం కలిసిరావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ట్రాఫిక్ సమస్య అధికమైంది. కొత్తపేట, విజయటాకీస్, ఓల్డుక్లబ్‌రోడ్డు, రైతుబజార్, బస్టాండ్, లాలాపేట, జిన్నాటవర్, కూరగాయల మార్కెట్, నాజ్‌కూడలి, డొంకరోడ్డు, మంగళదాస్‌నగర్, మణిపురం బ్రిడ్జి, సీతానగర్ తదితర ప్రాంతాల్లో రహదారులన్నీ రద్దీగా మారాయి. పండగ రోజుల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

నేడు బాబా ఆలయంలో వేడుకలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట గణేశ్వరరావు వీధిలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో శనివారం సాయిబాబా మహాసమాధి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు లక్ష్మీనరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదం స్వీకరించాలని కోరారు.

హైదరాబాద్‌లో కమిషనర్ పర్యటన



సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్టడీ టూర్‌లో భాగంగా కమిషనర్ పి.శ్రీనివాసులు శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థలో పర్యటించారు. పర్యటన వివరాలను ఒక ప్రకటన ద్వారా తెలిపారు. దుర్గం చెరువు వద్ద సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఎస్టీపీ నిర్వహణ, ఖర్చు గురించి తెలుసుకున్నారు. అనంతరం డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కార్యాలయానికి వెళ్లగా అక్కడి సిబ్బంది తమ పని తీరు వివరించారు. గార్బేజీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ప్రతి రోజూ ఎంత చెత్త వస్తుంది తెలుసుకుని తరలింపు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ ప్రాజెక్టుని పరిశీలించి మురుగునీరు శుద్ధి చేసే ప్రక్రియ పరిశీలించారు.



గోపూజ చేస్తున్న మహిళలు

ప్రతి ఒక్కరూ గోవుల్ని పూజించాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల్లో గోమాతను పూజించాలని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షుడు కె.వి.బ్రహ్మం అన్నారు. అవోపా ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరువారి తోటలోని గోశాలలో గోసేవ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడారు. అనంతరం మహిళలకు గోవులపై పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు లలితా సహస్రనామం చేసి, పసుపు, కుంకుమలతో గోవులకు పూజలు చేశారు. రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీను, గోపాల్‌రావు, చామర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అరుంధతినగర్‌కు వెళ్లేమార్గంలో చెరువును తలపించేలా..



న్యూగుంటూరుకు వెళ్లే దారిలో..

తటాకాలను తలపించిన రహదారులు

పండగ రోజు మురుగునీటితో తిప్పలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. సీతానగర్, అరుంధతినగర్, మూడువంతెనల కింద, నెహ్రూనగర్, డొంకరోడ్డు, రైలుపేట, గుంటూరువారితోట తదితర ప్రాంతాల్లోని రహదారులపై వర్షం నీరు చేరి చెరువులను తలపించాయి. గతుకులమయంగా మారిన రోడ్లపై మురుగునీరు నిలిచిపోయింది. ఆదిత్యానగర్, రెడ్డిపాలెం, శారదాకాలనీ, అగతవరప్పాడుకు వెళ్లే మార్గాలు తటాకాలను తలపించాయి. మురుగునీటిపై రాకపోకలకు నగరవాసులు అవస్థలు పడ్డారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయాలకు వెళ్లి వచ్చేవారు ఇబ్బందులు పడ్డారు. పండగ రోజు మురుగు నీటితో తిప్పలు తప్పలేదని పెదవి విరిచారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

వైభవంగా సాయినాథ రథోత్సవం

గుంటూరు సాంస్కృతికం : విద్యానగర్ మూడో లైనులోని సాయినాథ సన్నిధానంలో శుక్రవారం రాత్రి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. కార్యక్రమాలను ఆలయ గౌరవాధ్యక్షుడు యడ్లపాటి అశోక్‌కుమార్, అధ్యక్షుడు వడ్లమూడి గోపాలకృష్ణయ్య తదితరులు పర్యవేక్షించారు. శనివారం శిర్డీ సాయి సమాధి ఉత్సవాలు జరగనున్నాయి.

గుంటూరు తూర్పు

అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన పాదరక్షలు


జ్యోతి వెలిగించి కోరా షూస్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన పాదరక్షల ప్రజలకు అందించడం అభినందనీయమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. లక్ష్మీపురం ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన కోరా షూస్ షోరూమ్‌ను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ చెన్నైలో కోరా షూస్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కలసివు రహితంగా బూట్లు, చెప్పులు తయారు చేస్తున్నారన్నారు. కోరా షూస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కె.వి.చలపతి మాట్లాడుతూ మా సంస్థ టీడీ సర్టిఫైడ్ సిల్వర్ గ్రీన్ స్టార్‌తో ఐఎస్ఓ 9000, ఎస్ఏ8000 ప్రమాణాలు కలిగి ఉందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కోరా రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే విజయవాడ, కడప, వైజాగ్, తిరుపతిలో షోరూమ్‌లు ప్రారంభించామని, గుంటూరులో ఆరుదో షోరూమ్ ప్రారంభించామని వివరించారు. కార్యక్రమంలో అజంతా షూ సంస్థ పార్టనర్ కోరా విజయ, సోనోవిజన్ షోరూమ్ ఎండీ భాస్కర్‌మూర్తి పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. సెల్ కాన్ఫరెన్స్‌లో ఆయన అధికారులతో మాట్లాడారు. పూడికలు తీసిన డ్రెయిన్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఎరుపురంగు జెండాలు ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో, రహదారులపై నీరు నిలిచిపోకుండా వెంటనే బెయిల్ అవుట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు సచివాలయాల కార్యదర్శులు, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో ఉంటూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సెల్ కాన్ఫరెన్స్‌లో సీఎంవోహెచ్, ఎంహెచ్‌వోలు, ఈఈలు పాల్గొన్నారు.

భవిష్యత్తు వైపు అమ్మాయిల చూపు

గుంటూరు రైల్వే: అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గుంటూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే చైల్డ్ హెల్ప్ లైన్(1098) ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన జరిగింది. ఐక్యరాజ్యసమితి బాలికల దినోత్సవానికి ఈ ఏడాది ఎంచుకున్న అంశం భవిష్యత్తు వైపు అమ్మాయిల చూపు అని హెల్ప్‌లైన్ సభ్యుడు లక్ష్మణ్ నందన్ వివరించారు. కార్యక్రమంలో సావిత్రి, జెస్సీయా, ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ నాగేశ్వరరావు, జీఆర్‌పీ ఏఎస్ఐ సునీత, స్టేషన్ మేనేజర్ కిరణ పాల్గొన్నారు.

ఆలయాలకు స్వయం ప్రతిపత్తి హర్షణీయం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై ఏపీ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నారాయణం, వేణుగోపాల్, జంధ్యాల వెంకట రామలింగేశ్వరశాస్త్రి హర్షం ప్రకటించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడల్లో రాణిస్తూ.. పతకాలు పట్టేస్తూ!

గుంటూరు విద్యార్థుల సత్తా

పట్టాభిపురం, న్యూస్‌టుడే

నగరానికి చెందిన పలువురు చిన్నారులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్నారు. పట్టుదల, కృషి, అంకితభావంతో పతకాలను సాధిస్తున్నారు. వారిని తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. అలాంటి ఇద్దరు విద్యార్థుల గురించి తెలుసుకుందాం.

స్నేహితుల స్ఫూర్తితో..



స్థానిక పొన్నూరు రోడ్డుకు చెందిన 10వ తరగతి విద్యార్థి జి.బ్రహ్మాజీ మూడేళ్ల కిందట తాను చదువుతున్న స్కూల్లో స్నేహితులు త్రైక్వాండో శిక్షణ పొందడాన్ని చూసి ఆసక్తిచూపడంతో తండ్రి ప్రోత్సహించారు. అప్పటి నుంచి చదువుతోపాటు త్రైక్వాండోలో ప్రతిభను చాటుతూ కోచ్ అందరి ప్రశంసలు పొందుతున్నాడు.

అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలని..

2022లో ది చాంపియన్ త్రైక్వాండో అకాడమీ స్కూల్ గేమ్స్ పోటీల్లో బంగారు, 2023లో స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి త్రైక్వాండో పోటీల్లో వెండి, 2024లో జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించాడు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాలని లక్ష్యం పెట్టుకున్నట్లు బ్రహ్మాజీ అంటున్నాడు.

నాన్న కలల్ని నెరవేర్చాలని..



సంగడిగుంటకు చెందిన 9వ తరగతి విద్యార్థి షేక్ సాదిక్ అలీ క్రికెట్‌లో సత్తా చాటుతున్నాడు. తన తండ్రి షఫీక్ అలీకి క్రికెట్ అంటే ఇష్టం. తాను 6వ తరగతి చదువుతున్నప్పటి నుంచి క్రికెట్‌లో రాణించి తండ్రి షఫీక్ అలీకి కల్ని నెరవేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాడు. ఉదయం, సాయంత్రం వేళల్లో అరండల్‌పేటలోని పిచ్చుకలగుంటలో శిక్షణ పొందుతున్నాడు.

మరిన్ని విజయాలు సాధిస్తా..

2020లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 2022లో అండర్-14 జిల్లా స్థాయి పోటీల్లో తృతీయ స్థానం కైవసం చేసుకున్నాడు. అదే సంవత్సరం విజయవాడలో ఫ్యూచర్ క్రికెటర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాడు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సాదిక్ అలీ వెల్లడించాడు.


కొత్తపేట శివాలయంలో మహిషాసురమర్దిని


నెహ్రూనగర్: వెంకటేశ్వరస్వామి ఆలయంలో..


పరమయ్యకుంటలో..


జెండాచెట్టు: చినమహాలక్ష్మి ఆలయంలో


సీతానగర్‌లో..


వీవర్స్‌కాలనీలో..


భావనారుషి ఆలయంలో..


చినమహాలక్ష్మమ్మ ఆలయంలో


జగన్నాథస్వామి దేవాలయంలో..


కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఎమ్మెల్యే నసీర్‌కు సత్కారం


లాలాపేట వెంకటేశ్వరస్వామి ప్రాంగణంలో..


పాతగుంటూరులో పోలేరమ్మ..


నందివెలుగు రోడ్డులో..


అంజుమన్ స్కూల్ సమీపంలో..


గంటలమ్మచెట్టువీధిలో మహిషాసురమర్దిని


బుచ్చయ్యతోటలో..

దుష్టసంహారిణి.. మహిషాసురమర్దిని

నగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కొత్తపేట, లాలాపేట, మెయిల్‌నగర్, పరమయ్యకుంట, సోమువారిపేట, కామమనువారి వీధి, రైలుపేట, సీతానగర్, కొత్తపేట, గుంటూరువారితోట, ఆర్టీసీ కాలనీ, మంగళదాసనగర్, బుచ్చయ్యతోట, నెహ్రూనగర్, పట్టాభిపురం, ఏటుకూరురోడ్డు తదితర ప్రాంతాల్లో అమ్మవారు మహిషాసురమర్దిని, చండీదేవి, జయలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేడుకల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. -న్యూస్‌టుడే, నెహ్రూనగర్, పట్నంబజారు


పూలమార్కెట్‌లో కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారులు


కన్యకాపరమేశ్వర ఆలయంలో..

దసరా మామూళ్లకు ఒత్తిడి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా పలు విభాగాల ఉద్యోగులు, కార్మికులు మామూళ్ల వసూళ్లలో బిజీగా ఉన్నారు. పారిశుద్ధ్యం, వంట్యాగస్, కరెంట్ తదితర విభాగాల్లోని కార్మికులు కొద్ది రోజులుగా ఇంటింటికి వెళ్లి దసరా మామూళ్లు ఇవ్వాలని కోరుతున్నారు. కొంతమంది ప్రజలు తమ సంతోషంతో ఇచ్చినా, కొందరు ఇవ్వకపోవటంతో మరికొంత మంది ఇంటికే పదే పదే వచ్చి డబ్బులు ఇవ్వాలని అడుగుతున్నారు. డబ్బులు ఇచ్చేవరకు వెళ్లడం లేదు. ఇళ్ల ముందు నిల్చొని గట్టిగా కేకలు వేయడంతో ఆయా నివాసాల్లోని వాళ్లు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు, కూరగాయలు, వంటనూనెల ధరలు విపరీతంగా పెరగడంతో ఇబ్బందిగా మారిన నేపథ్యంలో దసరా మామూళ్లు పెద్ద మొత్తంలో ఇవ్వాల్సిరావడంతో ఒత్తిడి పెరుగుతోంది. ఇవ్వకపోతే బెదిరింపు ధోరణితో వ్యవహరించడం పై పెదవి విరుస్తున్నారు.

రోడ్లపైనే బస్సులు.. రాకపోకలకు కష్టాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ ప్రాంతంలో నిత్యం రాత్రి 7 గంటల సమయంలో టూరిస్టు బస్సుల్ని రోడ్డుపై నిలిపి ప్రయాణికుల్ని ఎక్కించుకుంటున్నారు. దీంతో ఇటుగా వచ్చే ఆర్టీసీ బస్సులు, సిటీ బస్సులు, ద్విచక్ర వాహనాలు చుట్టూ చేరుతున్నారు. నిత్యం హారన్ మోతలతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ ప్రాంతంలో రోడ్లపై టూరిస్టు బస్సుల్ని నిలుపుదల చేయకుండా ట్రాఫిక్ పోలీసులుగాని, రవాణాశాఖ అధికారులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. గతేడాది ఇక్కడ పనిచేసిన ట్రాఫిక్ సీఐ ఐలాండ్ పరిసర ప్రాంతాల్లో టూరిస్టు బస్సులు నిలుపుదల చేస్తే రూ.1,000 జరిమానా విధిస్తామని ఆదేశాలు జారీ చేశారు. సీఐ బదిలీ అయినప్పటి నుంచి ఆ నిబంధనలు అమలుకు నోచుకోవటం లేదు. ప్రస్తుతం దసరా పండుగ కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులతో టూరిస్టు బస్సులు రద్దీగా ఉంటున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్‌లో నిలిపిన ప్రైవేటు బస్సులు

వైభవంగా మహర్నవమి ఉత్సవాలు


చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి వైభవంగా మహర్నవమి ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాల్లో భాగంగా విశ్వశాంతిని కాంక్షిస్తూ చండీహోమం 9 మంది వేదపండితుల నిర్వహణలో జరిగింది. గణపతి, మహాశివలింగం, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఏపీ సీఐడీ అధికారి ఈశ్వరన్ దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.